ఆంధ్రజ్యోతి
ANDHRAJYOTHY
కుమరం భీం
జిల్లా వార్తలు
8
ఆదివారం 11 ఫిబ్రవరి 2024

సీపీఎం పోరాట ఫలితమే తునికాకు టెండర్లు

ఆసిఫాబాద్ రూరల్/కాగజ్‌నగర్, ఫిబ్రవరి 10: సీపీఎం, ఆదివాసీగిరిజన సంఘం పోరాటంతోనే తునికాకు ప్రభుత్వం టెండర్లు పిలుస్తోందని సీపీఎం నాయకుడు రాజన్న అన్నారు. శనివారం ఆయన ఆసిఫాబాద్, కాగజ్‌నగర్‌లో మాట్లాడారు. జిల్లాలోని 22కల్లాలకు టెండర్లు పిలిచారని, మిగిలిన 10యూనిట్లకు కూడా టెండర్లు పిలవాలని డిమాండ్ చేశారు. ఆసిఫాబాద్ డివిజన్‌లో రెండు యూనిట్లు(22కల్లాలు), కాగజ్‌నగర్ డివిజన్‌లో 13యూనిట్లకు 157కల్లాలకు టెండర్లు పిలువటం సంతోషకరమైన విషయమన్నారు. సమావేశాల్లో సీపీఎం జిల్లాకార్యదర్శి సభ్యుడు దుర్గం దినకర్, జిల్లా కమిటీ సభ్యులు గొడిసల కార్తీక్, కోట శ్రీనివాస్, జిల్లా అధ్యక్షురాలు కోరెంగ మాలశ్రీ పాల్గొన్నారు.

7 వేల ఇందిరమ్మ ఇళ్లు

- బడ్జెట్‌లో నిధుల కేటాయింపులు
- ఆరు గ్యారెంటీల అమలుకు చర్యలు

ఆసిఫాబాద్, ఫిబ్రవరి 10: కాంగ్రెస్ ప్రభుత్వం శనివారం అసెంబ్లీలో ఓటాన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశ పెట్టింది. 2024-25కు గాను రూ.2,75,891 కోట్లతో రాష్ట్ర ప్రభుత్వం ఓటాన్ అకౌంట్ బడ్జెట్ ప్రవేశపెట్టి వివిధ రంగాలకు కేటాయింపులు చేసింది. ఇందులో ప్రధానంగా ఆరు గ్యారంటీల అమలుకు రూ.53,196కోట్లు ప్రవేశ పెట్టగా విద్యరంగానికి రూ.21,389కోట్లు, వైద్యరంగానికి రూ.11,500 కోట్లు, గృహ నిర్మాణానికి రూ.7740కోట్లు కేటాయించింది. నియోజకవర్గానికి 3500ఇందిరమ్మ ఇండ్లను నిర్మించేందుకు బడ్జెట్‌లో కేటాయింపులు చేసింది. దీంతో కుమరంభీం ఆసిఫాబాద్ జిల్లాలోని ఆసిఫాబాద్, సిర్పూర్ నియోజకవర్గాలలో 7వేల ఇందిరమ్మ ఇండ్లు మంజూరు కానున్నాయి. ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్‌పై భిన్నాభిప్రాయాలు వ్యక్తమవుతున్నాయి.



కార్మిక, కర్షక వ్యతిరేక బడ్జెట్..

బోగే ఉపేందర్, సీపీఐ జిల్లా నాయకులు



రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ కార్మిక, కర్షక వ్యతిరేక బడ్జెట్. ఆరు పథకాలకు కేటా యించిన బడ్జెట్ ఏ మాత్రం సరిపోదు. సింగరేణి కార్మికులకు బడ్జెట్‌లో ఐటీ రద్దు ప్రస్తావన లేదు. కొత్త గనుల ఊసేలేదు. ఆర్టీసీకి రూ.500కోట్ల బకాయిల చెల్లింపు ప్రస్తావన లేదు. బడ్జెట్ అంకెల గారడిగా ఉంది.

పూర్తి బడ్జెట్ పెడితే బాగుండేది:

కాంపెల్లి ఊశన్న, ఉపాధ్యాయ సంఘం నాయకుడు



కొత్తగా ఏర్పడిన రాష్ట్ర ప్రభుత్వం ఓటాన్ అకౌంట్ బడ్జెట్ కాకుండా విస్తృతంగా పూర్తి స్థాయిలో బడ్జెట్ పెట్టుంటే బాగుండేది. ఓటాన్ బడ్జె ట్ కేవలం తాత్కాలిక బడ్జెట్ మాత్రమే.

అన్నివర్గాలకు న్యాయం..:

రావి శ్రీనివాస్, కాంగ్రెస్ పార్టీ సిర్పూరు నియోజకవర్గ ఇన్‌చార్జి



తెలంగాణలో కాంగ్రెస్ ప్రభుత్వం తొలిసారిగా బడ్జెట్ రూపొందించింది. ఈ బడ్జెట్‌లో అన్ని వర్గాలకు న్యాయం జరిగింది. వ్యవసాయ రంగానికి పెద్దపీట వేసినందుకు చాలా సంతోషంగా ఉంది. లక్షల కోట్ల అప్పులు ఉన్నప్పటికీ అందరికీ ఉపయోగపడేట్టు చేశారు. చాలా ఆనందదాయకం. ఇప్పుడు తెలంగాణ వచ్చినట్లయింది. ఆదాయానికి తగ్గట్టు బడ్జెట్‌లో నిధులు కేటాయించారు. డబుల్ రోడ్ల కేటాయంపునకు నిధులు కేటాయించేట్టు చేశారు. గిరిజన ఆవాసాలకు ఇండ్లు, రోడ్లు కల్పించేందుకు చర్యలు తీసుకున్నారు. కలెక్టరేట్‌లకు నిధులు కేటాయించారు.

బడ్జెట్ అంకెల గారడిలా ఉంది..

డాక్టర్ శ్రీనివాస్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు



రాష్ట్ర బడ్జెట్ అంకెల గారడిలా ఉంది. వికలాంగుల సంక్షేమానికి నిధులు కేటాయించలేదు. ఆసరా పెన్షన్‌కు బడ్జెట్‌లో నిధులు కేటాయించలేదు. కొత్త పెన్షన్ ఎలా మంజూరు చేసారన్న విషయం ప్రస్తావన లేదు. బడ్జెటలో ఐదు శాతం నిధులు వికలాంగుల పరిరక్షణకు కేటాయించాల్సి ఉండగా, కేటాయించక పోవటం దారుణం. రాష్ట్రంలో అప్పులున్నప్పటికీ ఎలా తీరుస్తారన్నది ప్రస్తావన లేకుండా చేశారు.

రాబడి విషయంలో ప్రస్తావన లేదు..

ఆశోక లోయా, వ్యాపారి, కాగజ్‌నగర్



బడ్జెట్ విషయంలో రాబడి విషయంపై ఎలాంటి ప్రస్తావన లేదు. ఆరు గ్యారంటీల స్కీంలకు రూ.53వేల కోట్లను కేటాయించారు. ఈ నిధులు సరిపోయేట్టు లేదు. అలాగే వ్యవసాయ రంగానికి కూడా రూ.19వేల కోట్లు కేటాయించారు. ఈ నిధులు సరిపోవు. నిరుపేదలకు వైద్యం కోసం ఆరోగ్యశ్రీకి నిధులు కేటాయించారు. ఇది నిరుపేదలకు ఉపయోగపడుతుంది.

పీవీటీజీలకు మెరుగైన వైద్యసేవలు అందించాలి

- కలెక్టర్ హేమంత్ బోర్కడే



మాట్లాడుతున్న కలెక్టర్ హేమంత్ బోర్కడే

ఆసిఫాబాద్, ఫిబ్రవరి 10: జిల్లాలోని పీవీటీజీలకు మెరుగైన వైద్య సేవలు అందించే విధంగా అధికారులు కృషిచేయాలని కలెక్టర్ హేమంత్‌బోర్కడే అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో పీవీటీజీలకు అందించే వైద్య సేవలపై ఏర్పాటు చేసిన సమావేశానికి ఆయన హాజరయ్యారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రధానమంత్రి జన్ మన్‌పథకం కింద పీవీటీజీలకు వైద్యసేవలు అందించేందుకు ఒప్పంద పద్ధతిన వైద్యాధికారులు, పారామెడికల్ సిబ్బంది, స్టాఫ్‌నర్సులు, ల్యాబ్‌టెక్నీషియన్‌లను నియమించామన్నారు. జిల్లాలోని మారుమూల పీవీటీజీ గ్రామాలకు వైద్యసేవలు అందించేందుకు మొబైల్‌హెల్త్ వాహనాన్ని ఏర్పాటు చేశామన్నారు. ఈ వాహనం ప్రతిరోజు ఉదయం 8గంటలకు ఆయాగ్రామాల్లో ఉండి వైద్యసేవలు అందించేందుకు అవసరమైన కార్యచరణ రూపొందించుకొని ఆ ప్రకారం చర్యలు తీసుకోవాలని తెలిపారు. పీవీటీజీలతో మమేకమై వైద్యసేవలపై వారికి అవగాహన కల్పించాలన్నారు. గ్రామాల్లో ప్రతిపీవీటీజీ కుటుంబాన్ని సందర్శించి ఆరోగ్యసమస్యలపై వివరాలు తెలుసుకోవాలని అవసరమైన వైద్యసేవలు అందించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. కార్యక్రమంలో జిల్లా వైద్య ఆరోగ్య శాఖాధికారి తుకారాం, సిబ్బంది పాల్గొన్నారు.

ఎన్నికల ప్రక్రియలో సెక్టోరల్ అధికారుల పాత్ర కీలకమైనది: కలెక్టర్

వచ్చేపార్లమెంట్ ఎన్నికల నిర్వహణలో సెక్టోరల్ అధికారుల పాత్ర కీలకమైనదని కలెక్టర్ హేమంత్ బోర్కడే అన్నారు. శనివారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ దాసరి వేణుతో కలిసి సెక్టోరల్ అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పార్లమెంట్ ఎన్నికల నిర్వహణలో సెక్టోరల్ అధికారులు భారత ఎన్నికల సంఘం నిబంధనలకు లోబడి సమర్థవంతంగా విధులు నిర్వహించాలన్నారు. తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాలను సందర్శించి ఆయా పోలింగ్ కేంద్రాల్లో కల్పించాల్సిన సౌకర్యాలపై కార్యాచరణ రూపొందించాలన్నారు. సహాయక పోలింగ్‌కేంద్రాలు పెరిగే అవకాశం ఉన్నందున అధికారులు, సిబ్బంది సంఖ్య పెరుగుతుందన్నారు. అందరూ సమన్వయంతో విధులు నిర్వహించాలని తెలిపారు. అధికారులకు కేటాయించిన రూట్‌మ్యాప్‌లను పాటించాలని, తహసీల్దార్, కార్యదర్శులు సమన్వయంతో పనిచేయాలన్నారు. ఈవీఎంలపై పూర్తి అవగాహన కలిగి ఉండాలని, పోలింగ్ రోజున ఈవీఎం సమస్యతలెత్తితే పోలింగ్ ప్రక్రియలో అంతరాయం లేకుండా ప్రత్యామ్నాయ చర్యలు తీసుకోవాలన్నారు. పోలింగ్‌రోజున ముందస్తుగా మాక్ పోలింగ్ నిర్వహించాలన్నారు. 17సీ డైరీపై అవగాహన కలిగి ఉండాలని, ప్రిసైడింగ్, సహాయ ప్రిసైడింగ్, ఇతర ఎన్నికల సంబంధిత అధికారుల సమన్వయంతో ఎన్నికల ప్రక్రియ విజయవంతంగా నిర్వహిం చేలా కృషిచేయాలని తెలిపారు. సమావేశంలో జిల్లా గిరిజనా భివృద్ధి అధికారి రమాదేవి, సెక్టోరియల్ అధికారులు, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

సెక్టోరల్ అధికారులతోనే ఎన్నికలు సఫలీకృతం -అదనపు కలెక్టర దీపక్ తివారి

కాగజ్‌నగర్: సెక్టోరల్ అధికారులతోనే ఎన్నికలు సఫలీకృతమవుతాయని అదనపు కలెక్టర్ దీపక్ తివారి అన్నారు. శనివారం కాగజ్‌నగర్‌లో సెక్టోరల్ అధికారులకు ఏర్పాటు చేసిన శిక్షణ కార్యక్రమంలో ఆయన త్వరలో జరగనున్న పార్లమెంటు ఎన్నికల్లో తీసుకోవాల్సిన సూచనలు, సలహాలపై వివరించారు. శిక్షణ శిబిరంలో ఆర్డీవో సురేష్, తహసీల్దార్ కిరణ్‌కుమార్, సెక్టార్ అధికారులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉద్యోగ సాధనలో యువకుడి హ్యాట్రిక్



రాకేష్

బెజ్జూరు, ఫిబ్రవరి 10: మండలంలోని మర్తిడి గ్రామానికి చెందిన దూపం రాకేష్ మూడు ప్రభుత్వ ఉద్యోగాలు సాధించాడు. గతేడాది అక్టోబర్‌లో విడుదలైన కానిస్టేబుల్ ఫలితాల్లో కానిస్టేబుల్‌గా ఎంపిక కాగా, ఈ ఏడాది జనవరిలో ఇండియన్‌రైల్వేలో గ్రూపు-డి ఉద్యోగానికి ఎంపికయ్యాడు. తాజాగా రాష్ట్రప్రభుత్వం విడుదల చేసిన గ్రూపు-4 ఫలితాల్లో రాష్ట్ర స్థాయిలో 2697ర్యాంకు, జిల్లా స్థాయిలో 17వ ర్యాంకు సాధించాడు. రాకేష్ పదో తరగతి వరకు సలుగుపల్లి జిల్లాపరిషత్, ఇంటర్మీడియట్ బెజ్జూరు ప్రభుత్వ జూనియర్ కళాశాల, డిగ్రీ దూరవిద్యలో చదివి ఉద్యోగాలకు సన్నద్ధమై ఎంపిక కావడంతో కుటుంబ సభ్యులు హర్షం వ్యక్తం చేస్తున్నారు.

విద్యాసామర్థ్యాల పెంపునకు కృషి చేయాలి



సమావేశంలో మాట్లాడుతున్న రమాదేవి

ఆసిఫాబాద్‌రూరల్, ఫిబ్రవరి 10: విద్యాసామర్థ్యాలను పెంపొందించేందుకు ఉపాధ్యాయులు కృషిచేయాలని గిరిజన సంక్షేమశాఖ ఉపసంచాలకురాలు ఆర్ రమాదేవి అన్నారు. శనివారం జిల్లాకేంద్రంలోని ఆదర్శ క్రీడాపాఠశాలలో ఆసిఫా బాద్, వాంకిడి, మోవాడ్ స్కూల్ కాంప్లెక్స్ ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. ఇంగ్లీష్ సామర్థ్యాల పెంపునకు అమలుపరుస్తున్న వంద రోజుల కార్యక్రమం తప్పకుండా అమలుచేయాలన్నారు. ప్రతి ఉపాధ్యాయుడు పాఠశాల సమయసారిని పాటించాలని కోరారు. విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తే ఉపాధ్యాయులపై శాఖాపరమైన చర్యలు తప్పవన్నారు. సమావేశంలో ఏసీఎంవో ఉద్ధవ్, ఏటీడబ్ల్యూవో క్షేత్రయ్య, స్పోర్ట్స్ అధికారి మీనారెడ్డి, జీసీడీవో శకుంతల, డీఆర్పీ వామన్‌రావు, ప్రధానోపాధ్యాయులు తిరుపతి, శ్రీనివాస్, కృష్ణారావు, రాజేశ్వర్, అనంతి, రవీందర్ పాల్గొన్నారు.

నవోదయ 9వ తరగతి ప్రవేశ పరీక్షకు స్పందన

కాగజ్‌నగర్, ఫిబ్రవరి 10: జవహర్ నవోదయ విద్యాలయంలో 9వ తరగతిలో 11ఖాళీ సీట్లకు శనివారం జరిగిన ప్రవేశ పరీక్షకు స్పందన లభించినట్టు ప్రిన్సిపాల్ చక్రపాణి తెలిపారు. ఉమ్మడిజిల్లా నుంచి 1017మంది దరఖాస్తులు చేసుకోగా, 735మంది హాజరైనట్టు తెలిపారు. అలాగే ఇంటర్ మొదటి సంవత్సరంలో 1529మంది దరఖాస్తులు చేసుకోగా 1195మంది విద్యార్థులు పరీక్షరాసినట్టు తెలిపారు.

గుట్టలను తవ్వుతున్న వారిపై చర్యలు తీసుకోవాలి

కాగజ్‌నగర్, ఫిబ్రవరి 10: చారిగాంలో పట్టణానికి చెందిన కొంత మంది గుట్టలను తవ్వుతున్నారని, వారిపై వెంటనే చర్యలు తీసుకోవాలని శనివారం చింతగూడకు చెందిన జాడిదీపక్ తహసీల్దార్ కిరణ్‌కుమార్‌కు వినతిపత్రం అందజేశారు. ఎలాంటి అనుమతులు లేకుండానే ఇష్టారాజ్యంగా గుట్టలను తవ్వుతున్నారని తెలిపారు. విచారణ జరిపి కేసు నమోదు చేయాలని కోరారు.

పేకాట స్థావరాలపై టాస్క్ పోలీసుల దాడులు

చింతలమానేపల్లి, ఫిబ్రవరి 10: చింతలమానేపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలోని కర్జెల్లి గ్రామశివారులో పేకాట ఆడుతున్నారన్న సమాచారంతో టాస్క్‌ఫోర్స్ పోలీసులు శనివారం దాడులు నిర్వహించారు. ఈదాడుల్లో 8మందిని పటుకొని వారివద్ద రూ.9,500స్వాధీనం చేసుకున్నట్లు టాస్క్‌ఫోర్స్ సీఐ రాణా ప్రతాప్ తెలిపారు. ఈ దాడుల్లో ఎస్సై సందీప్‌కుమార్, సిబ్బంది రమేష్, మధు, సంజీవ్, జిల్లా స్పెషల్‌పార్టీ పోలీసులు ఉన్నారు.

పులులు తిరిగే ప్రదేశాలను పరిశీలించిన ఎన్‌టీసీఏ బృందం



అటవీప్రాంతాన్ని పరిశీలిస్తున్న ఎన్‌టీసీఏ ఆడిట్ బృందం సభ్యులు

సిర్పూర్(టి), ఫిబ్రవరి 10: సిర్పూర్(టి) రేంజ్ పరిధిలోని ఇటిక్యాలపహాడ్ అటవీ ప్రాంతంలో మహారాష్ట్ర తడోబాటైగర్ రిజర్వుఫారెస్టు నుంచి కవ్వాల్‌టైగర్ రిజర్వు ఫారెస్టులోకి పులులు ప్రవేశించే ప్రదేశాలను శనివారం నేషనల్ టైగర్ కన్జర్వేషన్ అథారిటీ(ఎన్‌టీసీఏ) ఆడిట్ బృందం, రిటైర్డ్ ఐఎఫ్ఎస్ అధికారులు అలోక్‌కుమార్, యోగేష్, జిల్లా అటవీశాఖాధికారి నీరజ్‌కుమార్ టిబ్రెవాల్ పరిశీలించారు. ఈ సందర్భంగా తడోబా నుంచి కవ్వాల్ రిజర్వు ఫారెస్టులోకి పులులు వచ్చే రహదారులను వారు పరిశీలించి వాటిసంరక్షణపై ఎలాంటి చర్యలు తీసుకుంటున్నారని ఎఫ్ఆర్వో పూర్ణ చందర్‌రావును అడిగి తెలుసుకున్నారు. అడవులలో పులుల కోసం ప్రత్యేక కారిడార్‌ను ఏర్పాటుచేసి వాటి రక్షణకోసం చర్యలు తీసుకో వాలన్నారు. అదేవిధంగా ఇటిక్యాలపహాడ్ గ్రామంలో ఏర్పాటుచేసిన ప్లాంటేషన్‌తోపాటు అటవీవిస్తీర్ణం, పులుల సంరక్షణ స్థలాలను మ్యాప్‌ద్వారా పరిశీలించి అటవీశాఖాధికారులతో వివరాలు తెలుసుకున్నారు. ఈ సంద ర్భంగా అటవీ శాఖా ధికారులను అభినందించారు. ఆయన వెంట ఎఫ్ఆర్వో పూర్ణచందర్‌రావు, డిప్యూటీ రేంజ్ అధికారి ముసావీర్ అహ్మద్, సద్దాం హుస్సేన్, ఎఫ్‌బీవో షాహిద్‌అహ్మద్ తదితరులు పాల్గొన్నారు.

కాగజ్‌నగర్: కాగజ్‌నగర్‌అటవీ ప్రాంతాన్ని శనివారం నేషనల్‌టైగర్ మానిటరింగ్‌టీం సభ్యులు పరిశీలించారు.పులుల సంరక్షణకు తీసుకుంటున్న అంశాలపై డీఎఫ్‌వోనీరజ్, ఎఫ్ఆర్‌వో రమాదేవిని అడిగితెలుసుకున్నారు. వారివెంటడిప్యూటీ ఆర్‌వో శశిధర్‌బాబు, ఎఫ్‌బీవోలు నవ్య, బానయ్య, విజయ్, బాపుపటేకర్ పాల్గొన్నారు.

విద్యార్థులు క్రీడల్లో రాణించాలి

ఆసిఫాబాద్ రూరల్, ఫిబ్రవరి 10: విద్యార్థులు క్రీడల్లో రాణించి మండలానికి, జిల్లాకు మంచిపేరు తేవాలని ఎంపీపీ మల్లికార్జున్ అన్నారు. శనివారం జిల్లాకేంద్రంలోని టీటీడబ్ల్యూ ఆర్‌జెసీ బాలికల పాఠశాలలో జరిగిన జిల్లాస్థాయి కబడ్డీ పోటీలను ఆయన ప్రారంభించారు. విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో రాణించి తల్లిదండ్రులకు పాఠశాలకు మంచి పేరు తేవాలన్నారు. కార్యక్రమంలో సహకార చైర్మన్ అలీబీన్ అహ్మద్, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

27న ఎంపీపీపై అవిశ్వాస సమావేశం

సిర్పూర్(టి), ఫిబ్రవరి 10: ఈనెల 27న ఎంపీడీవో కార్యాలయంలో ఎంపీపీ సువర్ణపై అవిశ్వాస సమావేశం నిర్వహించనున్నట్లు ఎంపీడీవో రాజేశ్వర్ పేర్కొన్నారు. కాగజ్‌నగర్ ఆర్డీవో ఆదేశాల మేరకు ఎంపీటీసీ సభ్యులు అవిశ్వాస తీర్మాణ నోటీసులు అందజేసినట్లు తెలిపారు.

ఆర్థిక సాయం అందజేత

కౌటాల, ఫిబ్రవరి 10: మండలంలోని బోధంపల్లికి చెందిన రామిల్ల లక్ష్మి, శ్యామల పదిసంవత్సరాల క్రితం తల్లిదండ్రులు చనిపోగా ఒంటరిగా జీవిస్తున్నారు. దీంతో శివరామసాయి యూత్‌వెల్ఫేర్ సొసైటీ సభ్యులు పోలీసు సహకారంతో శనివారం నిత్యావసర వస్తువులతోపాటు దుప్పట్లు, రూ.3500 నగదును వారికి అందజేశారు. కార్యక్ర మంలో ఎస్సై మధుకర్, యూత్ సభ్యులు వెంకటేష్, పురు షోత్తం, విలాస్, పుండలిక్, విజయ్, తిరుపతి పాల్గొన్నారు.

భయం వీడి పరీక్షలకు సిద్ధం కావాలి

కౌటాల, ఫిబ్రవరి 10: విద్యార్థులు పరీక్షల సమయంలో భయం వీడి పరీక్షలకు సిద్ధం కావాలని విద్యానిపుణులు శ్రీనివాస్‌చారి, వరుణ్ అన్నారు. శనివారం మండల కేంద్రంలోని జగదాంబ ఫంక్షన్ హాలులో నిర్వహించిన ప్రేరణ కార్యక్రమంలో వారు మాట్లాడుతూ విద్యార్థులు పరీక్షల సమయంలో ఎలాంటి భయాందోళనకు గురి కావద్దన్నారు. ప్రతి విద్యార్థి సమయాన్ని వృథా చేయకుండా ప్రతిక్షణాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. మన జీవి తాన్ని మలుపు తిప్పేది ఈ పదోతరగతి పరీక్షలే అన్నారు. విద్యార్థులు ఎలాంటి భయాలకు గురికాకుండా పరీక్షలను ధైర్యంగా రాయాలన్నారు. కార్యక్రమంలో ఎంఈవో సోమయ్య, పాఠశాలల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

జాతరకు ముస్తాబైన వేంకటేశ్వరస్వామి ఆలయం

కెరమెరి, ఫిబ్రవరి 10: మండలంలోని అనార్‌పల్లి గ్రామంలో గల శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయం ఆదివారం నుంచి మూడు రోజులపాటు జరిగే జాతరకు ముస్తాబయింది. ఈ సందర్భంగా ఆలయంలో ఉదయం సుప్రభాత సేవలు, ప్రత్యేక పూజలతో పాటు స్వామివారి కల్యాణం నిర్వహించేందుకు ఆలయ కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాట్లు చేశారు. అలాగే సాయంత్రం స్వామి వారి రథోత్సవాన్ని నిర్వహిస్తామని ఆలయకమిటీ సభ్యులు తెలిపారు. అలాగే జాతరను పురస్కరించుకొని క్రికెట్, కబడ్డీ టోర్నమెంట్‌లు నిర్వహిస్తామన్నారు.

విద్యాసదస్సును విజయవంతం చేయండి

కౌటాల, ఫిబ్రవరి 10: ఈనెల 13న ఆసిఫాబాద్ జిల్లా కేంద్రంలోని ఎస్ఎంగార్డెన్స్ నిర్వహించే టీఎస్ యూటీఎఫ్ విద్యాసదస్సును విజయవంతం చేయాలని ఆసంఘం నాయకులు కోరారు. శనివారం స్థానికంగా వారు మాట్లాడుతూ సమావేశానికి రాష్ట్ర అధ్యక్షుడు జంగయ్య, డీఈవో అశోక్, డీటీడీవో రమాదేవి హాజరవుతారన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు పృథ్వీ, రాజన్న,పరమేశ్వర్,సంతోష్,ఆరీఫ్ పాల్గొన్నారు.

కేవీపీఎస్ డైరీ ఆవిష్కరణ

వాంకిడి, ఫిబ్రవరి 10: వాంకిడి పోలీసు స్టేషన్‌లో శనివారం కేవీపీఎస్‌డైరీలను ఎస్సైలు సాగర్, తేజస్వీ ఆవిష్కరించారు. కార్యక్రమంలోకేవీపీఎస్ నాయకులు దినకర్,కార్తీక్,గణేష్, మల్లేష్‌తదితరులు పాల్గొన్నారు.

విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే చర్యలు

సిర్పూర్(యు), ఫిబ్రవరి 10: విధుల పట్ల నిర్లక్ష్యం చేస్తే శాఖాపరమైన చర్యలు తీసుకుంటామని మహగాం స్కూల్ కాంప్లెక్స్ ప్రధానోపాధ్యాయురాలు అనిత అన్నారు. శనివారం మధ్యాహ్నం స్కూల్ కాంప్లెక్స్ పరిధిలోని ఉపాధ్యాయుల సమావేశం నిర్వహించారు. విద్యార్థులకు నాణ్యమైన విద్య అందించడానికి చర్యలు తీసుకోవాలన్నారు. పాఠశాలకు సంబంధించిన రికార్డులు ఎప్పటికప్పుడు పూర్తి చేయాలన్నారు. సమయపాలన పాటించాలన్నారు. అదేవిధంగా ఉపాధ్యాయుల సమస్యలను పరిష్కారించడానికి తనవంతు కృషి చేస్తానన్నారు. కార్యక్రమంలో ఆయాపాఠశాలల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



సింగరేణి అభివృద్ధికి కృషి చేయాలి

శ్రీరాంపూర్, ఫిబ్రవరి 10: ప్రతి గనికి నిర్దేశించిన బొగ్గు ఉత్పత్తి చేసి సింగరేణి అభివృద్ధికి కృషి చేయాలని ఎస్‌వోటు జీఎం కె రఘుకుమార్, ఎస్ఆర్పీగ్రూప్ గనులఏజెంట్ గోపాల్‌సింగ్ అన్నారు. వర్క్‌షాప్, సీహెచ్‌పీ, ఆర్కేన్యూటెక్ గనిపైశనివారం మల్టీడిపార్ట్‌మెంటల్ సమావేశం నిర్వహించగా, వారు ముఖ్య అతిథులుగా హాజరై మాట్లాడారు. సంస్థ స్థితిగతులను అవగాహన చేసుకొని నిర్దేశిత ఉత్పత్తి లక్ష్యం కోసం ప్రతీ ఉద్యోగి ప్రయత్నించాలన్నారు. ఆర్థికంగా సింగరేణి అభివృద్ధికి కృషి చేయాలన్నారు. ఏఐటీయూసీ ఏరియాకార్యదర్శి ఎస్‌కె బాజీసైదా మాట్లాడుతూ, ఉద్యోగులు విధులకు గైర్హాజరు కావద్దన్నారు. గనుల్లో వివిధ కేటగిరీల్లో పనులు చేపట్టేందుకు కార్మికులు ముందుకు రావాలని కోరారు. అనంతరం పవర్‌పాయింట్ ప్రజెంటేషన్‌ద్వారా సంస్థ స్థితిగతులను ఉద్యోగులకు వివరించారు. కార్యక్రమంలో ఏరియా ఇంజనీర్ చంద్రశేఖర్‌రెడ్డి, డీజీఎంలు అరవిందరావు, చిరంజీవులు, ఏజెంట్ రాముడు పాల్గొన్నారు.

కాంట్రాక్టు కార్మికులకు జేబీసీసీఐ వేతనాలు ఇవ్వాలి

జైపూర్, ఫిబ్రవరి 10: రాష్ట్రంలోని సింగరేణి థర్మల్ పవర్ ప్లాంట్‌లో పనిచేస్తున్న కాంట్రాక్టు కార్మికులకు జేబీసీసీఐ వేతనాలు ఇవ్వాలని హెచ్ఎంఎస్ నాయకులు ఆర్ విక్రమ్, ప్రదీప్‌రెడ్డి, చిప్పకుర్తి సంపత్ శనివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. కాంట్రాక్టు కార్మికుల వేతనాలు పెంచాలని ఈనెల16న జరిగే ఆల్ ఇండియా సమ్మెలో కాంట్రాక్టు కార్మికులందరూ పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.

పీఆర్‌వోను అభినందించిన జీఎం



శ్రీకాంత్‌ను అభినందిస్తున్న సురేష్

శ్రీరాంపూర్, ఫిబ్రవరి 10: హైదరాబాద్‌లోని సింగరేణి కార్యాలయంలో ప్రజాసంబంధాల అధికారి(పీఆర్‌వో)గా పనిచేస్తున్న శ్రీరాముల శ్రీకాంత్ డాక్టరేట్ పొందిన సందర్భంగా సీపీఆర్‌వో, జీఎం(కో-ఆర్డినేషన్) ఎం సురేష్ శనివారం తన కార్యాలయంలో అభినందించారు. నిజామాబాద్‌లోని తెలంగాణ విశ్వవిద్యాలయంలో" రోల్‌ఆఫ్ సోషల్ మీడియా ఇన్ సోషల్‌అండ్‌పొలిటికల్ మూమెంట్స్‌ఏ కేస్ స్టడీ ఆఫ్ తెలంగాణ మూమెంట్" అన్న అంశంపై శ్రీకాంత్ పరిశోధన చేయగా, యూనివర్శిటీ ఆయనకు డాక్టరేట్‌ను ప్రదానం చేసింది. కరీంనగర్‌లోని కాపువాడకు చెందిన బీఎస్ఎన్ఎల్ ఉద్యోగి శ్రీరాముల మల్లేశం-దేవికల కుమారుడైన శ్రీకాంత్ ఎంఎస్సీ (ఎలక్ట్రా నిక్స్), ఎంబీఏ, ఎంసీజే, ఎంఎస్‌డబ్ల్యూ పూర్తిచేశారు. సబ్‌ఎడిటర్‌గా పలు పత్రికల్లో ఏడేళ్లపాటు పని చేశారు. అలాగే కేంద్ర సమాచార మంత్రిత్వశాఖకు చెందిన హైదరాబాద్ ప్రెస్ ఇన్‌ఫర్మేషన్ బ్యూరోలో జూనియర్ గ్రేడ్‌ఐఐఎస్ అధికారిగా మూడేళ్లపాటు సేవలందించారు. ఎనిమిదేళ్లుగా సింగరేణిలో సంక్షేమాధికారిగా, పర్సనల్ అధికారిగా పనిచేస్తుండగా, ప్రస్తుతం హైదరాబాద్‌లో కంపెనీ ప్రజాసంబంధాల అధికారిగా విధులు నిర్వర్తిస్తున్నారు.

ఉత్పత్తి, ఉత్పాదక లక్ష్యాలను పెంచాలి: జీఎం

మందమర్రి టౌన్, ఫిబ్రవరి 10: ఏరియాలో ఉత్పత్తి, ఉత్పాదకత లక్ష్యాలను పెంచాలని మంద మర్రి జీఎం మనోహర్ పేర్కొన్నారు. శనివారం ఏరియాలోని కేకేఓసీపై మొదటి, రెండు షిఫ్టుల్లో మల్టీడిపార్టుమెంటల్ సమావేశాల్లో పాల్గొని మాట్లాడారు. భూగర్భగనుల్లో యంత్రాల పని తీరు పెంచాలన్నారు. ఉత్పత్తిలక్ష్యాలను చేరుకోవడానికి కేవలం40రోజుల సమయం మాత్రమే ఉందన్నారు. ఈ సందర్భంగా రక్షణ ప్రతిజ్ఞచేశారు. కార్యక్రమంలో ఏఐటీయూసీ బ్రాంచి సెక్రెటరీ సలేంద్ర సత్యనారాయణ, అధికారులసంఘం అధ్యక్షుడు రమేష్, ప్రాజెక్టుఆఫీసర్ రమేష్, సత్యనారాయణరాజు పాల్గొన్నారు.

రక్షణతో కూడిన ఉత్పత్తికి కృషి చేయాలి

రెబ్బెన, ఫిబ్రవరి 10: సింగరేణిలో ప్రతి ఒక్కరూ రక్షణతో కూడిన ఉత్పత్తికి కృషి చేయాలని జీఎం రవిప్రసాద్ అన్నారు. శనివారం మల్టీడిపార్టుమెంటు ఉద్యోగులతో ఏర్పాటుచేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉద్యోగులు సమయపాలన పాటించాలన్నారు. సంస్థ ఇచ్చిన లక్ష్యాలను అధిగమించేట్టు చూడాలన్నారు. సమావేశంలో ఎస్‌వోటూ జీఎం ఉమాకాంత్, కైరిగూడ ప్రాజెక్టు అధికారి సత్యనారాయణ, ఏజీఎం తిర్మల్‌రావు, డీజీఎం ఉజ్వల కుమార, పర్సనల్ మేనేజర్ రెడ్డిమల్ల తిరుపతి, ఉద్యోగులు పాల్గొన్నారు.

A VI ANAND FANTASY
From the Director of

ఈనెల 16న బ్రహ్మాండమైన విడుదల



సుదర్శన్ 35 ఎంఎం - ఎ/సి ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

SVC సంగీత 70 - ఆర్.సి.పురం	SVC ఈశ్వర్ 70 - అత్తాపూర్
SVC శ్రీలక్ష్మి/ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్	SVC శివశక్తి 70 ఎంఎం - కాప్రా

రాజధాని డీలక్స్ - దిల్‌సుఖ్‌నగర్	శ్రీ సాయిరాం 70 - మల్కాజ్‌గిరి
వెంకటరమణ పద్మావతి - కాచిగూడ	శ్రీ కృష్ణ 70 ఎ/సి - ఉప్పల్
ముక్త 35 ఎంఎం ఎ/సి - ఆబిడ్స్	నర్తకి 70 ఎ/సి - అల్వాల్
తారకరామ 70 ఎ/సి-కాచిగూడ	వైజయంతి 70 ఎ/సి - నాచారం
విశ్వనాథ్ ఎ/సి - కూకట్‌పల్లి	సాయిరంగ 70 ఎ/సి - మియాపూర్
భ్రమరాంబ ఎ/సి - కూకట్‌పల్లి	BR హైటెక్ - మాదాపూర్
లక్ష్మీకళ సినీప్లైడ్ - మూసాపేట్	సూపర్ 70 ఎ/సి - బాలాపూర్
శ్రీరాములు ఎ/సి - మూసాపేట్	శ్రీ ప్రేమ 70 ఎ/సి - తుక్కుగూడ
ప్రశాంత్ ఎ/సి - సికింద్రాబాద్	స్వప్న 70 ఎ/సి - కాటేదాన్
తాళ్ళూరి కాంప్లెక్స్ - ఇ.సి.ఐ.ఎల్	శ్రీ రమణ కాంప్లెక్స్ - అంబర్‌పేట
సంపూర్ణ 70ఎంఎం - వనస్థలిపురం	సంతోష్ 70 - ఇబ్రహీంపట్నం
భుజంగ 70ఎంఎం - జీడిమెట్ల	గణేష్ 70 ఎ/సి - శంషాబాద్
గోకుల్ 70 ఎ/సి - ఎర్రగడ్డ	ముకుంద్ 70 - మేడ్చల్
శ్రీదేవి 70 ఎ/సి - చిలకలగూడ	

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	జిఎస్ఎమ్ - మదీనగూడ	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	నెక్లెస్ సత్వ - కవాడిగూడ	సినిమాస్ - బాలానగర్
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	సినిమాస్ - చందానగర్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	మంజీరామాల్ - కూకట్‌పల్లి	లక్ష్మీనరసింహ - మియాపూర్
ఆర్.కె. - బంజారాహిల్స్	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి

BLASTING BLOCKBUSTER నేడే చూడండి



సంధ్య 35 - ఆర్.టి.సి. క్రాస్ రోడ్స్ 11.15,2.15,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound
(టికెట్ ధర : 150/- 110/- 50/-

అర్జున్ 70ఎంఎం ఎ/సి - కూకట్‌పల్లి (టికెట్ ధర : 150/- 100/-) 11.30,2.30,6.30,9.30	తారకరామ 70ఎంఎం - కాచిగూడ (టికెట్ ధర : 225/-150/- 50/-) 11.15,2.15,6.00,9.00

ఇంద్రనాగేంద్ర 70 - కర్మన్‌ఘాట్ (టికెట్ ధర : 175/- 110/- 50/-) 2.30,9.30	SVC శ్రీలక్ష్మి - కర్మన్‌ఘాట్ (టికెట్ ధర : 150/- 110/- 50/-) 11.30,2.30,6.30,9.30	మహాలక్ష్మి కాంప్లెక్స్ - కొత్తపేట (టికెట్ ధర : 150/- 110/- 50/-) 11.15,2.30,6.15,9.45
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ (టికెట్ ధర : 200/-) 8.00,9.00,11.00,12.00, 2.00,5.00,5.20,8.00,11.00	జిఎస్ఎమ్ - మదీనగూడ (టికెట్ ధర : 200/- 250/-) 9.30,12.00,12.50,4.10, 6.40,7.30,10.00,10.50	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ (టికెట్ ధర : 200/- 250/-) 10.00,1.15,4.30,7.45,11.00
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి (టికెట్ ధర : 295/- 350/-) 9.30,12.45,3.55,7.05,10.15	నెక్లెస్ సత్వ - కవాడిగూడ (టికెట్ ధర : 200/- 250/-) 9.30,12.50,4.10,6.40,7.30,10.00,10.50	సినిమాస్ - బాలానగర్ (టికెట్ ధర : 200/- 250/-) 10.00,1.15,4.30,7.45,11.00
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట (టికెట్ ధర : 200/- 250/-) 10.00,1.00,3.40,4.20,7.40,11.00	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ (టికెట్ ధర : 200/- 250/-) 9.30,12.40,4.10,4.40,7.30,10.50	సినిమాస్ - చందానగర్ (టికెట్ ధర : 200/- 250/-) 10.00,1.15,4.30,7.45,11.00

GLOBAL CINEMAS LLP

TRUE LOVE TRUE HIT నేడే చూడండి



(టికెట్ ధర : 110/- 80/- 50/-

సుదర్శన్ 35 ఎంఎం - ఎసి ఆర్.టి.సి.క్రాస్ రోడ్స్ 11.00,2.15,6.00,9.15
Enjoy 4k Laser Projection & Dolby Atmos Sound

విశ్వనాథ్ - కూకట్‌పల్లి 11.45,2.45,6.45,9.45
రాజధాని 70ఎంఎం - దిల్‌సుఖ్‌నగర్ 2.00,9.00
తాళ్ళూరి 70ఎంఎం - ఇసిఐఎల్ 11.00,6.00

మల్టీప్లెక్స్ టికెట్ ధర : 150/-


ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.35,1.50,4.50	ప్రెస్టీజ్ మాల్ - గచ్చిబౌలి 1.15,10.50	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్ 10.30,11.00
ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్ 9.45,5.45,11.00	అట్రియమ్ - గచ్చిబౌలి 1.10,7.45	టివోలి - సికింద్రాబాద్ 1.50,7.50
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి 10.05,4.20	ఎస్2 నోము - మల్లాపూర్ 1.15,11.00	విజయలక్ష్మి - ఎల్.బి.నగర్ 1.50,7.30
జి.వి.కె.మాల్ - బంజారాహిల్స్ 1.10,10.40	శాలిని శివాని - దిల్‌సుఖ్‌నగర్ 2.00,4.20	సినీ ప్లానెట్ - కొంపల్లి 1.45,4.40
జిఎస్ఎమ్ - మదీనగూడ 3.50,10.30	సినిమాస్ - బాలానగర్ 2.00,4.20	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.40,1.35,7.30
నెక్లెస్ సత్వ - కవాడిగూడ 1.25,7.25	సినిమాస్ - చందానగర్ 2.00,4.20	ఏషియన్ రాధిక - కాప్రా 10.30,1.35
అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్ 4.20,10.30	లక్ష్మీనరసింహ - మియాపూర్ 7.30pm	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 4.40,7.30
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట 1.25,7.15	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి 7.30pm	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి 1.30,7.35	మూవీటైమ్ - అమీర్‌పేట 4.20pm	జె.పి.సినిమాస్ - చందానగర్ 1.40,4.35,7.20
ఆర్.కె. - బంజారాహిల్స్ 1.30pm	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి 7.00pm	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 4.25,10.35
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్ 12.50,10.50	స్కైమాల్ - సనత్‌నగర్	లక్ష్మీకళ సినీప్లైడ్ - మూసాపేట్ 11.30,6.20
గలేరియా - పంజాగుట్ట 10.00,7.15	మంజీరామాల్ - కూకట్‌పల్లి 1.35,11.10	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.30,4.30
ఐకాన్ - హైటెక్‌సిటీ 12.40,10.40	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి 10.30,4.50	ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 2.30pm
పిపిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్ 4.20,11.00	మంత్రామాల్ - అత్తాపూర్ 1.30,7.50	షా షమోషా - చింతల్
పిపిఆర్ సినిమాస్ - ముసారాంబాగ్ 4.55,7.35	సుధా - శాలిబండ 10.05,7.25	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి 1.00,10.15
		మూవీమ్యాక్స్ - మౌలాలి 4.45,11.15

జెమిని ఎ/సి - వరంగల్	తిరుమల 70ఎంఎం - ఖమ్మం	జెమిని ఎ/సి - మంచిర్యాల
పిపిఆర్ ఎస్2 ఎ/సి - వరంగల్	గీతా 70 - నిజామాబాద్	ప్రతిమ ఎ/సి - కరీంనగర్
శ్రీదేవి ఎ/సి - హన్మకొండ	వేణు 70 - నిజామాబాద్	తిరుమల 70 - సూర్యాపేట
శ్రీనివాస్ ఎ/సి - కరీంనగర్	సినిమాస్ 70 - ఆర్మూర్	విక్రో సినీప్లెక్స్ ఎ/సి - మిర్యాలగూడ
తిరుమల - మహబూబ్‌నగర్	విష్ణురాం 70ఎంఎం - కోదాడ	మురళి సినిమాస్ - రాయచూర్
వెంకటేశ్వర 70 - గద్వాల్	జెహెచ్ఆర్ 70ఎంఎం - కోదాడ	

GEETHA FILM DISTRIBUTERS

వాలెంటైన్స్ డే శుభాకాంక్షలతో

ఈనెల 14న బ్రహ్మాండమైన విడుదల




ఎ.ఎం.బి.సినిమాస్ - గచ్చిబౌలి 10.05,4.00,7.15	ఏషియన్ సినీస్క్వేర్ - ఉప్పల్ 10.45,1.55,7.30	శివగంగ - దిల్‌సుఖ్‌నగర్ 11.15,6.00
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	ఏషియన్ రాధిక - కాప్రా 1.30,7.40	షా షమోషా - చింతల్ 11.15,6.15
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్		
ఏషియన్ సత్యం - అమీర్‌పేట్ 10.15,1.25,7.30	ఎంక్యూబ్ మాల్ - అత్తాపూర్ 10.40,1.30,7.35	లక్ష్మీకళ సినీప్లైడ్ - మూసాపేట్ 11.20,2.45,6.20,9.35
ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం 10.30,1.35,4.40,7.45,10.50	ఎంజెఆర్ సినీస్క్వేర్ - నారపల్లి 10.35,4.40,7.25	జె.పి.సినిమాస్ - చందానగర్ 10.00,1.10,7.25
సినీ ప్లానెట్ - కొంపల్లి		

భ్రమరాంబ 70 - కూకట్‌పల్లి 11.30,6.30	స్వప్న కాంప్లెక్స్ ఎ/సి - కాటెదాన్ 11.15,6.00	లక్ష్మి 70ఎంఎం - కర్మన్‌ఘాట్
మెగా 70 ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్		ఇంద్రనాగేంద్ర - కర్మన్‌ఘాట్ 6.00pm
కోణార్క్ 70 ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్	తారకరామ ఎ/సి - కాచిగూడ 8.00,11.15	మహాలక్ష్మి 70ఎంఎం - కొత్తపేట 11.15,6.15
BRహైటెక్ 70 - మాదాపూర్		

జెమిని ఎ/సి - వరంగల్ | శ్రీదేవి ఎ/సి - హన్మకొండ | తిరుమల - మహబూబ్‌నగర్ | రేఖా 70 - నిజామాబాద్

ఈనెల 15న బ్రహ్మాండమైన విడుదల




శాంతి 70 ఎంఎం - నారాయణగూడ
మెగా 70ఎంఎం ఎ/సి - దిల్‌సుఖ్‌నగర్

లక్ష్మీకళ సినీప్లైడ్ - మూసాపేట్	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్
ఎ.ఎం.బి. సినిమాస్ - గచ్చిబౌలి	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	జిఎస్ఎమ్ - మదీనగూడ	సినిమాస్ - బాలానగర్
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	నెక్లెస్ సత్వ - కవాడిగూడ	సినిమాస్ - చందానగర్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	లక్ష్మీనరసింహ - మియాపూర్
ఆర్.కె. - బంజారాహిల్స్	మంజీరామాల్ - కూకట్‌పల్లి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
గలేరియా - పంజాగుట్ట	మంత్రామాల్ - అత్తాపూర్	మూవీటైమ్ - అమీర్‌పేట
ఐకాన్ - హైటెక్‌సిటీ	సుధా - శాలిబండ	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి

GLOBAL CINEMAS LLP



MUKTA A2 CINEMAS — RAMAKRISHNA GLITTERATI

AMB CINEMAS GACHHIBOWLI | PRASADS MULTIPLEX NTR GARDENS

PVR INOX: CYBERABAD INORBIT MALL - MADHAPUR | SUJANA FORUM PRISTAGE MALL - KPHB | ICON HI-TECH - MADHAPUR | NEXT GALLERIA MALL - PANJAGUTTA | IRRAM MANZIL | MUSARAMBAGH | CENTRAL MALL - PANJAGUTTA | RK MALL - BANJARA HILLS | ATRIUM MALL - GACHIBOWLI | PRESTON PRIME - GACHIBOWLI | S2 CINEMAS - MALLAPUR | GVK ONE - BANJARA HILLS | MP MALL - KACHIGUDA | GSM MALL - MIYAPUR | SATTVA NECKLACE MALL - KAVADIGUDA | ASHOKA - KUKATPALLI |

Cinépolis: LULU MALL - KUKATPALLY | MANTRA MALL - ATTAPUR | CCPL - MALKAJGIRI | SUDHA - SHALIBANDA | DSL VIRTUE MALL - UPPAL

MIRAJ CINEMAS: SHALINI SIVANI - DSKN | BALANAGAR | CHNADRA NAGAR | MIYAPUR | MALKAJGIRI


ASIAN CINEMAS: CINE PLANET - KOMPALLY | M CUBE MALL - ATTAPUR | — AAA CINEMAS AMEERPET

MOVIE TIME: GACHHIBOWLI | AMEERPET | SKY MALL SANATH NAGAR — TIVOLI SECUNDERABAD

INDRA: VENKATARAMANA COMPLEX - KACHIGUDA — MOVIEMAX AMR MALL - MOULALI

PRIYA THEATRE MALLAPALLI | METRO THEATRE BAHADURPURA | SAI RAJA MUSHEERABAD

ఈనెల 16న బ్రహ్మాండమైన విడుదల



దేవి 70 ఎ/సి - ఆర్.టి.సి.క్రాస్‌రోడ్స్
ENJOY 4K LASER PROJECTION & DOLBY ATMOS SOUND

ప్రసాద్స్ - ఎన్.టి.ఆర్ గార్డెన్స్	నెక్లెస్ సత్వ - కవాడిగూడ	సినిమాస్ - బాలానగర్
ఎ.ఎం.బి. - గచ్చిబౌలి	అశోకా మాల్ - కూకట్‌పల్లి వై జంక్షన్	సినిమాస్ - చందానగర్
సెంట్రల్‌మాల్ - పంజాగుట్ట	మంజీరామాల్ - కూకట్‌పల్లి	లక్ష్మీనరసింహ - మియాపూర్
ఫోరం మాల్ - కూకట్‌పల్లి	సి.సి.పి.ఎల్ - మల్కాజ్‌గిరి	రాఘవేంద్ర - మల్కాజ్‌గిరి
ఆర్.కె. - బంజారాహిల్స్	మంత్రామాల్ - అత్తాపూర్	జిపిఆర్ మాల్ - కూకట్‌పల్లి
ఇనార్బిట్‌మాల్ - మాదాపూర్	సుధా - శాలిబండ	మూవీటైమ్ - అమీర్‌పేట
గలేరియా - పంజాగుట్ట	డిఎస్ఎల్ మాల్ - ఉప్పల్	ఎస్.ఎల్.ఎన్ - గచ్చిబౌలి
ఐకాన్ - హైటెక్‌సిటీ	ఏషియన్ సత్యం - అమీర్‌పేట్	స్కై మాల్ - సనత్‌నగర్
పిపిఆర్ సినిమాస్ - ఎర్రమంజిల్	ఏషియన్ సినీమార్ట్ - ఆర్.సి.పురం	టివోలి - సికింద్రాబాద్

BHAVANI FILMS 9848028739

విద్యార్థులు క్రమశిక్షణతో ఉన్నత శిఖరాలకు చేరుకోవాలి



మంచిర్యాల కలెక్టరేట్, ఫిబ్రవరి 10: విద్యార్థులు క్రమశిక్షణ కలిగి ఉండి ఉన్నత శిఖరాలకు చేరుకోవాలని అభ్యాస పాఠశాల ప్రిన్సిపాల్ సాన సుధతి పేర్కొన్నారు. శనివారం పాఠశాల వార్షికోత్సవాన్ని జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాలులో నిర్వహించారు. విద్యార్థులు చేసిన శాస్త్రీయ, సాంస్కృతిక నృత్యాలు, సైన్స్ కిట్ ప్రదర్శనలు అలరించాయి. అనంతరం విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఆమె మాట్లాడుతూ విద్యార్థులు చిన్నతనం నుంచే చదువుతో పాటు క్రీడలపై ఆసక్తిని పెంచుకోవాలన్నారు. వైద్యుడు ఎగ్గెన శ్రీనివాస్, కరస్పాండెంట్ గిరీష్‌కుమార్, వెంకటేశ్వర్లు, సీతార, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

గృహజ్యోతిని సద్వినియోగం చేసుకోవాలి

దండేపల్లి, ఫిబ్రవరి 10: గృహజ్యోతి పథకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏడీఈ ప్రభాకర్‌రావు కోరారు. శనివారం మండల కేంద్రంలో ఆన్‌లైన్ విధానాన్ని పరిశీలించారు. 200 యూనిట్ల లోపు ఉచిత విద్యుత్‌ను అమలు చేసేందుకు ప్రభుత్వం చర్యలు చేపట్టిందన్నారు. రేషన్, ఆధార్ కార్డు, ప్రజాపాలన దరఖాస్తు నంబర్, ఫోన్ నంబర్‌లతో నమోదు చేసుకోవాలన్నారు. ఏఏవో నరేందర్‌రావు, ఏఈఈ రాయనర్సు, పాల్గొన్నారు.

బిల్లులు వచ్చేదెప్పుడు?

● అప్పు చేసి అభివృద్ధి పనులు ● మూడేళ్లుగా పెండింగ్‌లో బిల్లులు
● ఆందోళనలో మాజీ సర్పంచులు
● ప్రభుత్వం ఆదుకోవాలని వేడుకోలు



బిల్లులు పెండింగ్‌లో ఉన్న మల్లీడి పాఠశాల, రాంపూర్‌లో రైతువేదిక భవనం

భీమిని, ఫిబ్రవరి 10: అభివృద్ధి పనులకు సంబంధించిన బిల్లులు రాకపోవడంతో మాజీ సర్పంచులు ఇబ్బందులు పడుతున్నారు. ఆదరించిన గ్రామస్థులకు ఐదేళ్లపాటు సేవ చేసి ఇటీవల పదవీకాలం ముగియడంతో బిల్లుల విషయమై ఆందోళన చెందుతున్నారు. అభివృద్ధి పనులకు ఎలాగైనా ప్రభుత్వం బిల్లులు చెల్లిస్తుందనే గంపెడాశతో అప్పులు తెచ్చి పనులు పూర్తి చేశారు. పల్లెల సర్వతోముఖాభివృద్ధికి పాటుపడిన వారు బిల్లులు రాక ఇబ్బందులు పడుతున్నారు. పలు పంచాయతీల్లో చేసిన పనులకు సంబంధించి రూ.5 లక్షల నుంచి రూ.20 లక్షల బకాయిలు ఉన్నాయి. లక్షల కొద్ది అప్పులు తెచ్చి చేసిన పనులకు బిల్లులు రాకపోవడంతో తాజా మాజీ సర్పంచులు తలలు పట్టుకుంటున్నారు.

- పనులు పూర్తయినా రాని బిల్లులు

గ్రామాల్లో పల్లె పకృతి, బృహత్ ప్రకృతి వనాలు, క్రీడా ప్రాంగణాలతో పాటు విద్యుత్, తాగునీరు పైపులైన్ల మరమ్మతు, మన ఊరు మన బడి, ఇతర అవసరాలకు ఖర్చు చేసిన బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయి. వైకుంఠ ధామాలు, డంపింగ్‌యార్డు పనులు సర్పంచులే చేపట్టగా ఆ బిల్లులు పెండింగ్‌లోనే ఉన్నాయి. ఈ పనులన్నీ 2023 మధ్యలోనే పూర్తయ్యాయి. వీటి కోసం అప్పులు తెచ్చి మరీ పనులను పూర్తి చేశామని సర్పంచులు చెబుతున్నారు. వీటితో పాటు తాగు నీటి నిర్వహణ, ఇతర అత్యవసరాలకు సంబంధిం చిన బిల్లుల కోసం మాజీ సర్పంచులు ఎదురు చూస్తు న్నారు. ఈనెల 2వ తేదీ నుంచి గ్రామ పరిపాలన ప్రత్యేకాధికారుల చేతుల్లోకి వెళ్లడం తో మాజీ సర్పంచులు ఆందోళన చెందుతు న్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం తమను ఆదుకోవాలని కోరుతున్నారు. అభివృద్ధి పనులను పూర్తి చేయాలని లేని పక్షంలో సర్పంచులకు నోటీసులు ఇస్తామని గత ప్రభుత్వం బెదిరింపుకు గురి చేసిందని మాజీ సర్పంచులు ఆవేదన వ్యక్తంచేశారు.

- మచ్చుకు కొన్ని పెండింగ్ బిల్లులు...

బిట్టూరుపల్లి పంచాయతీ పరిధిలో రైతువేదికకు రూ.5 లక్షలు బకాయిలున్నాయి. చిన్న తిమ్మాపూర్ గ్రామ పంచాయతీ పరిధిలో వైకుంఠధామం నిర్మాణానికి రూ.7 లక్షలు, పల్లె ప్రకృతి వనం లక్ష, మల్లీడి గ్రామ పంచాయతీలో మన ఊరు మన బడికి రూ.16 లక్షలు, అప్రోచ్ రోడ్లకు రూ.3 లక్షలు, మల్లీడి నుంచి దుబ్బగూడెం రోడ్డుకు రూ.3 లక్షలు బకాయిలు ఉన్నాయి. అన్నీ గ్రామ పంచాయతీల్లో ఇదే పరిస్థితి నెలకొంది.

ప్రభుత్వం కనికరం చూపాలి....

బల్గం సంతోష్, మల్లీడి మాజీ సర్పంచ్



పల్లె ప్రగతిలో చేపట్టిన పనులతో పాటూ గ్రామంలో ఇతర అవసరాల నిమిత్తం రూ.20 లక్షల వరకు ఖర్చుచేశా. పనులు చేసిన వెంటనే నిధులు మంజూరవవుతాయని భావించి అప్పులు తెచ్చి మరీ పనులు పూర్తి చేశా. బిల్లుల కోసం ఎదురుచూపులు తప్పడం లేదు. ప్రభుత్వం పెండింగ్ బిల్లులు చెల్లించాలి.

అప్పులు తెచ్చి పనులు చేశా..

ఎల్లాగౌడ్, మాజీ సర్పంచ్, బిట్టూరుపల్లి



కొత్త పంచాయతీ ఆదాయం లేదు. అభివృద్ధి పనుల కోసం అప్పులు తెచ్చి పనులు చేశాను. అధికారుల ఒత్తిడితో పనులు పనులు పూర్తి చేసినప్పటికీ బిల్లులు రాకపోవడంతో అప్పుల భారం పెరుగుతుంది. అధికారులు స్పందించి బిల్లులు వచ్చేలా చూడాలి. ఆర్థికంగా ఇబ్బందులు పడుతున్నాం.

త్వరగా బిల్లులు మంజూరు చేయాలి

భూమయ్య, మాజీ సర్పంచ్, చిన్నతిమ్మాపూర్



పెండింగ్ బిల్లులు త్వరగా విడుదల చేయాలి. పనులు చేయకుంటే నోటీసులు అందజేస్తామని బెదిరించి మరీ పనులను పూర్తి చేయించారు. బిల్లులు ఇవ్వంలో జాప్యం చేశారు. రెండు ఏళ్లుగా బిల్లుల కోసం ఎదురు చూస్తున్నాం.. బిల్లులు తక్షణమే అందేలా చర్యలు చేపట్టాలి.

హైదరాబాద్ టీంకు మూడో స్థానం

ఏసీసీ, ఫిబ్రవరి 10: ఎస్‌బీఐ ఇంటర్‌సర్కిల్ జాతీయస్థాయి టోర్నమెంట్‌లో హైదరాబాద్ జట్టు మూడోస్థానంలో నిలిచింది. న్యూఢిల్లీలో నిర్వహిస్తున్న ఈ టోర్నమెంట్‌లో దేశవ్యాప్తంగా 16టీంలు పాల్గొనగా హైదరాబాద్‌టీం ఢిల్లీటీంను ఓడించి మూడోస్థానాన్ని కైవసం చేసుకున్నట్లు టీం కోచ్, కళ్యాణిఖని బ్రాంచ్ డిప్యూటీ మేనేజర్ శ్యాం శనివారం తెలిపారు.

వాహనదారులు పత్రాలు కలిగి ఉండాలి

మందమర్రిటౌన్, ఫిబ్రవరి 10: ప్రతి వాహనదారుడు వాహనానికి సంబంధించి అన్ని ధ్రువీకరణ పత్రాలు కలిగి ఉండాలని సీఐ మహేందర్‌రెడ్డి తెలిపారు. శనివారం రాత్రి ఒర్రెగడ్డ ప్రాంతంలో కార్డెన్ సర్చ్ నిర్వహించారు. సరైన పత్రాలు లేని నాలుగు వాహనాలను పట్టుకుని సీజ్ చేశారు. సీఐ మాట్లాడుతూ ప్రతీ వాహనదారుడు రోడ్డు భద్రత నియమాలు పాటించాలని, వాహనపత్రాలు కలిగి ఉండాలన్నారు. ఎస్‌ఐలు పోలీసులు పాల్గొన్నారు.

మందమర్రిలో ఏటీఎం చోరీ పరికరాలు

మందమర్రిటౌన్, ఫిబ్రవరి 10: గోదావరిఖనిలో ఏటీఎంలలో శనివారం దొంగతనం జరిగింది. ఏటీఎం మిషన్‌ను గ్యాస్ కట్టర్లతో కట్ చేసి డబ్బులను దొంగిలించుకు పోయారు. దొంగతనానికి ఉపయోగించిన పరికరాలను మందమర్రిలోని సింగరేణి మహిళ జూనియర్, డిగ్రీ, పీజీ కళాశాల సమీపంలోని జాతీయ రహదారి పక్కన దొంగలు పడేశారు. వాటిని శనివారం పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. దొంగతనం చేసిన వారు మందమర్రి మీదుగా వెళ్లి ఉంటారని పోలీసులు భావిస్తున్నారు.

కొనసాగుతున్న ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు

మందమర్రిరూరల్, ఫిబ్రవరి 10: గ్రామాల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాలు కొనసాగుతున్నాయి. శనివారం పలు గ్రామాల్లో ప్రత్యేకాధికారులు సిబ్బంది చేత పారిశుధ్య పనులను చేయించారు. రోడ్లు, మురికి కాలువలను శుభ్రం చేయించారు. సారంగపల్లిలో ప్రత్యేకాధికారి రమ్య, కార్యదర్శి వీరేందర్‌లు పారిశుధ్య పనులను చేయించారు.

వేమనపల్లి: వేమనపల్లి పీహెచ్‌సీలో ఎంపీడీవో లక్ష్మయ్య పారిశుధ్య పనులను చేయించారు. ఆరోగ్య కేంద్రం ఆవరణలో ఉన్న చెత్తా, చెదారాన్ని సిబ్బంది చేత తీసి వేయించారు. వారంలో ఒక రోజు ఆరోగ్య కేంద్రంలో పారిశుధ్య పనులను చేయించాలని కార్యదర్శి సిరాజ్‌కు సూచించారు. హెల్త్ అసిస్టెంట్ లింగయ్య తదితరులు పాల్గొన్నారు. దస్నాపూర్‌లో పంచాయతీ అధికారి శ్రీపతి బాపురావు పారిశుధ్యంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ప్రజలందరు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు.

కాసిపేట: ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాల్లో భాగంగా శనివారం దేవాపూర్ ఎంపీడీవో ఆలీం ఆధ్వర్యంలో పారిశుధ్య పనులు జరిగాయి. సిబ్బంది చేత పారిశుధ్యపనులను చేయించారు. ఎంపీడీవో మాట్లాడుతూ పరిసరాలను ప్రజలందరు పరిశుభ్రంగా ఉంచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్ భోజన్న, పంచాయతీ కార్యదర్శులు, సిబ్బంది పాల్గొన్నారు.

మంత్రి శ్రీధర్‌బాబును కలిసిన ఎమ్మెల్యే వివేక్



మందమర్రి టౌన్, ఫిబ్రవరి 10: రాష్ట్ర ఐటీ శాఖ మంత్రి శ్రీధర్‌బాబును శనివారం హైదరాబాద్‌లోని ఆయన చాంబర్‌లో చెన్నూరు ఎమ్మెల్యే వివేక్ వెంకటస్వామి, ఆయన తనయుడు వంశీ వివేక్‌లు మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి సత్కరించారు. వారం రోజులుగా పెద్దపల్లి పార్లమెంట్ పరిధిలో కాకా వెంకటస్వామి క్రికెట్ పోటీలు జరుగుతున్నాయని, బహుమతి ప్రధానానికి రావాలని శ్రీధర్‌బాబును కోరారు.

క్రీడలకు సింగరేణి పెద్దపీట

మందమర్రిటౌన్, ఫిబ్రవరి 10: సింగరేణి యాజమాన్యం క్రీడలకు పెద్దపీట వేస్తుందని గుర్తింపు సంఘం మందమర్రి ఏరియా బ్రాంచ్‌కార్యదర్శి సలేంద్ర సత్యనారాయణ తెలిపారు. శనివారం సింగరేణి పాఠశాల మైదానంలో నిర్వహిస్తున్న దివంగత ఏఆర్ డీఎస్పీ శశిధర్ స్మారక ఇన్విటేషన్ రాష్ట్ర స్థాయి ఫుట్‌బాల్ పోటీలను ఆయన ప్రారంభించారు. ఆయన మాట్లాడుతూ గెలుపోటములను ఒకే విధంగా తీసుకోవాలన్నారు. కాగా గద్వాల-మందమర్రి జట్లు తలపడగా గద్వాల జట్టు విజయం సాధించింది. ఈ కార్యక్రమంలో గుర్తింపు సంఘం నాయకులు పాల్గొన్నారు.

ఎస్పీఎంలో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించాలి



రౌండ్‌టేబుల్ సమావేశంలో పాల్గొన్న నాయకులు, ట్రేడ్ యూనియన్ నాయకులు, కార్మికులు

కాగజ్‌నగర్, ఫిబ్రవరి 10: ఎస్పీఎంలో గుర్తింపు సంఘాలకు వెంటనే ఎన్నికలు నిర్వహించాలని కార్మికసంఘాల నాయకులు డిమాండు చేశారు. శనివారం బాలభారతి పాఠశాలలో ప్రజాసంఘాల ఐక్యవేదిక ఆధ్వర్యంలో ట్రేడ్ యూనియన్ నాయకులు, వివిధపార్టీలనాయకులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా బీఎస్పీ రాష్ట్రకార్యదర్శి సిడాం గణపతి మాట్లాడుతూ ఎస్పీఎంలో ట్రేడ్‌యూనియన్ ఎన్నికలు నిర్వహించాలన్నారు. ఐక్యవేదిక గౌరవ అధ్యక్షుడు జయదేవ్, ఉపాధ్యక్షుడు నర్సయ్య మాట్లాడుతూ ఎస్పీఎంలో కార్మికులకు క్యాంటిన్ సౌకర్యం లేకపోవటం దారుణమన్నారు. జేకేయాజమాన్యం స్థానికులకు అన్యాయం చేస్తోందన్నారు. ట్రేడ్‌యూనియన్ నాయకులు అంబాల ఓదెలు, వెంకటేశం మాట్లాడుతూ కార్మికచట్టాలు మిల్లులో అమలు కావటం లేదన్నారు. కార్మికులు చనిపోయిన కూడా యాజమాన్యం పరిహారం విషయంలో పట్టించుకోవటం లేదన్నారు. శ్రమ దోపిడీ చేసి కోట్లు గడిస్తోందన్నారు. ఈ ప్రాంత వాసులకు పూర్తిగా అన్యాయం జరుగుతోందన్నారు. స్థానికేతరులకు ఎక్కువ జీతాలిచ్చి, ఇక్కడి వారికి తక్కువ జీతాలిచ్చి యాజమాన్యం పబ్బం గడుపుతోందన్నారు. సమస్యలను నిలదీసేందుకు ప్రయత్నిస్తే తొలగిస్తామని బెదిరింపులకు పాల్పడటం ఎంతవరకు సమంజసమన్నారు. వెంటనే ఎస్పీఎంలో ట్రేడ్‌యూనియన్ ఎన్నికలు నిర్వహించాలన్నారు. లేనిపక్షంలో ఆందోళనబాట పట్టాల్సిన అవసరం ఉందన్నారు. సమావేశంలో ట్రేడ్‌యూనియన్‌నాయకులు ముంజం ఆనంద్, కలికోట రమణయ్య, సీనియన్ అడ్వకేట్ రజిహైదర్, కిషోర్, ఆదివాసి జిల్లా నాయకులు సోయం చిన్నయ్య, పొన్న రమేష్, ఎడీ అతార్, పద్మశాలిసంఘనాయకులు గడిదాసు మల్లయ్య, బివేణు, లోకేష్,ఎస్పీఎం కార్మికులు పాల్గొన్నారు.

ప్రజాసేవలో చేతన్ ఆర్గానిక్ సంస్థ

జైనూర్, ఫిబ్రవరి 10: ప్రజలకు వివిధ రంగాల్లో సేవలందించేందుకు ఏజెన్సీ ప్రాంతంలో ఆర్గానిక్ సంస్థ ముందంజలో ఉందని జైనూర్ సీఐ అంజయ్య అన్నారు. పోలీసు స్టేషనులో శనివారం చేతన్ ఆర్గానిక్ సంస్థ రీజనల్‌మేనేజర్ దాసన్ల ప్రభాకర్ యువకులకు వాలీబాల్ కిట్‌లను అందజేశారు. అనంతరం సీఐ అంజయ్య మాట్లాడుతూ యువకులు, రైతులు వ్యవసాయంతోపాటు క్రీడారంగంలోనూ మంచి గుర్తింపు తెచ్చుకోవాలన్నారు. కార్యక్రమంలో చేతన్ ఆర్గానిక్ సంస్థ కోర్డినేటర్ కవిత, స్వర్ణలత, షకీల్, ఏసు పాల్గొన్నారు.

కరపత్రాలు విడుదల

జైనూర్, ఫిబ్రవరి 10: స్థానిక పోలీసు స్టేషన్‌లో ఎస్ఎఫ్ఐ జిల్లాఅధ్యక్షుడు షేక్ జాఫర్, ఎస్సై సందీప్ పదవ తరగతి టాలెంట్ టెస్ట్ కరపత్రాలను శనివారం విడుదల చేశారు. ఈ సందర్భంగా షేక్‌జాఫర్ మాట్లాడుతూ పదవతరగతి విద్యార్థులకు త్వరలో జరగనున్న పదవతరగతి వార్షికపరీక్షలో మొదటి శ్రేణి మార్కులు సాధించేందుకు ఈనెల 18న జైనూరులో టాలెంట్ టెస్ట్ నిర్వహిస్తున్నామని అన్నారు.

పారిశుధ్యంపై శ్రద్ధ వహించాలి

పెంచికలపేట, ఫిబ్రవరి 10: పారిశుధ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని ఎంపీడీవో రమేష్ అన్నారు. మండలంలోని ఎల్కపల్లి, ఎల్లూరు, ఆగర్‌గూడ గ్రామాల్లో నర్సరీలను, పారిశుధ్య పనులను పరిశీలించారు. గ్రామాల్లో చెత్త పేరుకుపోకుండా ఎప్పటికప్పుడు తొలగించాలని సూచించారు. సమస్యలను కార్యదర్శులను అడిగి తెలుసుకున్నారు. ఆయనవెంట కోఆప్షన్ సభ్యుడు సాజిత్, సత్యనారాయణ, రాజన్న పాల్గొన్నారు.

జైనూర్: మండలకేంద్రంలో, పవర్‌గూడలలో శనివారం ఈవో శ్రీనివాస్‌రెడ్డి, ప్రత్యేక అధికారి తిరుపతి సమక్షంలో పారిశుధ్య పనులు చేపట్టారు. రోడ్డుపైనున్న చెత్తాచెదారాన్ని తొలగించారు. రోడ్డుకిరువైపులా పెరిగిన గడ్డి తీసివేశారు. మాజీసర్పంచులు గేడాంవనిత, మేస్రాం పార్వతీబాయి, గ్రామపటేల్ అనకమారుతి, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

సీఐకి సన్మానం

జైనూర్, ఫిబ్రవరి 10: మండల కేంద్రంలోని సీఐ కార్యాలయంలో ఎంపీటీసీల ఫోరం మండలఅధ్యక్షుడు కుంర భగ్వంత్‌రావ్ శనివారం నూతనసీఐ అంజయ్యను సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆదివాసీ ప్రాంతంలో పేదలకు సహకరించాలని ఆయన కోరారు. అనంతరం సీఐ అంజయ్య మాట్లాడుతూ పేదల కోసం పోలీసులు నిరంతరం సేవలందిస్తారని, ఎలాంటి ఆపద వచ్చిన సమాచారం అందించాలన్నారు.

లింగాపూర్ ఆసుపత్రిలో వైద్యసిబ్బంది కొరత

● డిప్యుటేషన్‌ల రద్దుతో యథాస్థానానికి వెళ్లిన సిబ్బంది
● ఇబ్బందులు పడుతున్న మండల ప్రజలు




లింగాపూర్‌లోని ప్రభుత్వాసుపత్రి

లింగాపూర్, ఫిబ్రవరి 10: మండల కేంద్రంలోని ఆసుపత్రిలో సకలసౌకర్యాలు ఉన్నాయి. కానీ వైద్యం చేయడానికి వెద్యులు మాత్రం లేరు. ఇటీవల ప్రభుత్వం డాక్టర్లు, స్టాఫ్‌నర్సులు, ల్యాబ్‌టెక్నీషియన్లు, ఫార్మసిస్టులు, హెల్త్ అసిస్టెంట్‌ల డిప్యూటేషన్లు రద్దుచేస్తూ ఉతర్వులు జారీచేయడంతో ఇక్కడ పనిచేస్తున్న సిబ్బంది వారువచ్చిన ప్రదేశాలకు వెళ్లారు. దీంతోమండలంలోగల ప్రభూత్వాసుపత్రి సిబ్బందిలేక వెలవెలబోతోంది. మండలప్రజలకు వైద్యం అందించడానికి ఒక్కరు కుడా లేకపోవడంతో తమ పరిస్థితి ఏంటని మండల ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 15వేల జనాభా కలిగిన మండలానికి ఏకైక ప్రభూత్వాసుపత్రికావడంతో ప్రజలుప్రభుత్వ వైద్యంపైనే అధారపడి ఉన్నారు. ప్రభుత్వం వెంటనే స్పందించి ఖాళీపోస్టుల్లో వైద్యసిబ్బందిని భర్తీ చేయాలని మండలవాసులు కోరుతున్నారు.



ఖాళీగా ఉన్న వైద్యుడి కుర్చీ



పెరిగిన వేతనాలను అందించాలి

ఏసీసీ, ఫిబ్రవరి 10: మున్సిపల్ కార్మికులకు పెరిగిన వేతనాలను ఈ నెల నుంచే అందించాలని మున్సిపల్ కాంట్రాక్టు కార్మికులు శనివారం చైర్మన్ రావుల ఉప్పలయ్యకు వినతిపత్రం అందించారు. వారు మాట్లాడుతూ మున్సిపల్ కార్మికులకు వెయ్యి రూపాయల వేతనం పెంచినందుకు సీఎం రేవంత్‌రెడ్డికి కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. మంచిర్యాల మున్సిపల్ కౌన్సిల్‌లో తీర్మానం ఆమోదించి ఈ నెల నుంచి పెరిగిన వేతనాన్ని అందించాలన్నారు. యూనియన్ గౌరవాధ్యక్షుడు హరికృష్ణ, రామస్వామి, లింగయ్య, తిరుపతి తదితరులు పాల్గొన్నారు.

బడ్జెట్‌పై భిన్నస్వరాలు

- విద్య, వైద్య రంగానికి పెద్దపీట
- ఆరు గ్యారెంటీల అమలుకు చర్యలు
- ఓట్ ఆన్ అకౌంట్‌పై పెదవి విరుపు



మంచిర్యాల, ఫిబ్రవరి 10 (ఆంధ్రజ్యోతి): రాష్ట్ర ప్రభుత్వం అసెంబ్లీలో శనివారం ఓట్ ఆన్ అకౌంట్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి భట్టి విక్రమార్క శాసనసభ సమావేశాల సందర్భంగా 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. రాష్ట్ర ప్రభుత్వం వివిధ రంగాలకు ఆశాజనకమైన బడ్జెట్‌ను ప్రవేశపెట్టింది. రూ. 2,75, 891 కోట్ల బడ్జెట్‌ను ప్రవేశపెట్టినప్పటికీ, దానిపై భిన్న స్వరాలు వినిపిస్తున్నాయి. జిల్లాకు ప్రత్యేకంగా నిధుల ప్రస్తావన లేకుండగా, గంప గుత్తగా ప్రకటించడంపై ఆయా వర్గాల ప్రజలను ఒకింత నిరాశపరిచింది.

విద్య, వైద్య రంగానికి పెద్దపీట..

బడ్జెట్‌లో ప్రజలకు కనీస అవసరాలైన విద్య, వైద్యానికి పెద్దపీట వేయడంపై ప్రజలు హర్షం వ్యక్తం చేస్తున్నారు. విద్యా రంగానికి రూ. 21, 389 కోట్లు కేటాయించగా, వైద్యానికి రూ.11, 500 కోట్లు కేటాయించారు.

కాంగ్రెస్ మేనిఫెస్టోలో పేర్కొన్న విధంగా అభయ హస్తం పథకం (ఆరు గ్యారెంటీల అమలు) కోసం బడ్జెట్ కేటాయించడం పేద, మధ్య తరగతి ప్రజలకు ఊరట కల్పిస్తుండగా, రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద వైద్య ఖర్చుల పరిమితిని రూ. 5 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచారు. గత ప్రభుత్వ హయాంలో ఆరోగ్యశ్రీ పథకం బకాయిలు చెల్లించ నందున పథకం నిర్వీర్యం కాగా, ప్రస్తుతం బడ్జెట్ కేటాయింపుల కారణంగా పేద, మధ్యతరగతి ప్రజలకు వైద్య సేవలు మెరుగు పడనున్నాయి.

గృహజ్యోతి పథకం కింద రూ.500లకే సిలిండర్ అమలుకు బడ్జెట్‌లో స్థానం కల్పించారు. రూ.200 యూనిట్ల ఉచిత విద్యుత్ పథ కానికి సైతం బడ్జెట్ కేటాయించడంతో త్వరలో పై రెండు పథకాల అమలుకు శ్రీకారం చుట్టే అవకాశాలున్నాయి. విద్యా రంగంలో భాగంగా ప్రతీ మండలానికి అంతర్జాతీయ ప్రమాణాలతో తెలంగాణ పబ్లిక్ స్కూల్స్ ఏర్పాటు చేసేందుకు అవసరమైన రూ.500 కోట్ల బడ్జెట్ కేటాయించడంపై హర్షాతిరేకాలు వ్యక్తమవుతున్నాయి.

బడ్జెట్ ఆశాజనకంగా ఉంది

డా. యెగ్గెన శ్రీనివాస్, టీఎస్ఎంసీ మెంబర్



తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ ఆశాజనకంగా ఉంది. గతేడాదితో పోలిస్తే కొంతమేర కేటాయింపులు తగ్గినప్పటికీ వివిధ పథకాల అమలుకు తీసుకుంటున్న చర్యలు బాగున్నాయి. ఆరోగ్యశ్రీ పరి మితి రూ. 10 లక్షలకు పెంచడం హర్షించదగ్గ విషయం. ప్రభుత్వ నిర్ణయంతో వైద్య పరంగా ఆర్థిక భారం తగ్గే అవకాశాలు ఉన్నాయి.

బడ్జెట్ ఎలక్షన్ స్టంట్....

వెరబెల్లి రఘునాథ్, బీజేపీ జిల్లా అధ్యక్షుడు



తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ పూర్తిగా ఎన్నికల స్టంట్. పార్లమెంటు ఎన్నికల్లో లబ్ధిపొందడమే లక్ష్యంగా బడ్జెట్ కేటాయింపులు కనిపిస్తున్నాయి. పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశ పెట్టకుండా...ఓట్ ఆన్ అకౌంట్ ప్రవేశ పెట్టడంతోనే ఆ విషయం స్పష్టం అవుతోంది. కొత్తగా ఏర్పాటైనా ఇతర రాష్ట్రాల ప్రభుత్వాలు కూడా పూర్తిస్థాయి బడ్జెట్ ప్రవేశపెట్టగా, తెలంగాణలో ఓట్ ఆన్ అకౌంట్ ప్రవేశపెట్టడం ప్రజల దృష్టి మరల్చడమే అవుతుంది.

విద్యారంగానికి ప్రాధాన్యం

ఆళ్ల రాజేందర్, ఎస్టీయూ జిల్లా ప్రధాన కార్యదర్శి



తెలంగాణ బడ్జెట్‌లో విద్యా రంగానికి రూ. 21వేల కోట్లు కేటాయించడం హర్షణీయం. ఫీజు రీయింబర్స్‌మెంట్, స్కాలర్‌షిప్ సకాలంలో విడుదల చేయడం వల్ల విద్యా ర్థులకు మేలు జరుగుతుంది. తెలంగాణ పబ్లిక్ స్కూల్ ఏర్పాటుతోపాటు గ్రామాల్లో ఉన్న పాఠశాలల అభివృద్ధికి చర్యలు తీసుకోవాలి. ఐటీఐ కాలేజీలకు పూర్వవైభవం తెస్తామనడం సంతోషకరం. స్కిల్ యూనివర్సిటీ ఏర్పాటుపై ప్రభుత్వ ఆలోచన బాగుంది.

అంకెల గారడి....

రంగు రాజేశం, కన్వీనర్ సామాజిక న్యాయ వేదిక



తెలంగాణ ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ అంకెల గారడిగానే ఉంది. వివిధ వర్గాల ప్రజలకు ఇచ్చిన హామీ ల మేరకు కేటాయింపులు లేవు. బడుగు బలహీన వర్గాల ప్రజలకు కేటాయింపులు నామ మాత్రంగానే ఉన్నాయి. కీలకమైన విద్య, వైద్య రంగాలకు కేటాయించిన బడ్జెట్‌తో హామీ మేరకు అభివృద్ధి జరిగే అవకాశం లేదు.

గిరిజన సంప్రదాయాలతో కుర్రేఘూడ్ జాతర



పూజలు నిర్వహిస్తున్న గిరిజనులు

కాసిపేట, ఫిబ్రవరి 10: గిరిజనుల గురువు పహాండి కూపర్ లింగు జాతర శనివారం అట్టహాసంగా ప్రారంభమైంది. తెల్లవారుజామున భక్తులు అగ్ని గుండంలో నడిచారు. పరిసర ప్రాంతాల నుంచి గిరిజన భక్తులు పెద్ద సంఖ్యలో హాజరై మొక్కులు చెల్లించుకున్నారు. కూపర్ లింగు స్వామి దీక్ష చేపట్టిన భక్తులు మాల విరమణ చేసి మొక్కులు చెల్లించుకున్నారు. పలువురు ప్రజాప్రతినిధులు హోమం నిర్వహించారు. ప్రజలు, మహిళలు, భక్తులు పాల్గొన్నారు.

గ్రామాల అభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం



ఇందన్‌పల్లిలో పనులు ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే

జన్నారం, ఫిబ్రవరి 10: గ్రామాల అభివృద్ధే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ అన్నారు. శనివారం పలు గ్రామాల్లో సీసీ రోడ్లు, మురికి కాలువల నిర్మాణాలు, కల్వర్టుల నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ఎమ్మెల్యే మాట్లాడుతూ రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వం గ్రామాల అభివృద్ధే ధ్యేయంగా ముందుకు సాగుతుందన్నారు. గత పాలకుల నిర్లక్ష్యం వల్ల గ్రామాలు అభివృద్ధికి ఆమడదూరంలో ఉన్నాయన్నారు. దీర్ఘకాలికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను దశల వారీగా పరిష్కరిస్తామన్నారు. ప్రజాప్రతినిధులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సీసీ రోడ్ల నిర్మాణలకు భూమి పూజ

వేమనపల్లి, ఫిబ్రవరి 10: ముల్కలపల్లి, కేతనపల్లి, గ్రామాల్లో శనివారం ఎంపీటీసీ సంతోష్‌కుమార్ సీసీ రోడ్ల నిర్మాణ పనులకు భూమి పూజ చేశారు. ఆయన మాట్లాడుతూ రూ.35 లక్షల ఎన్ఆర్ఈజీఎస్ నిధులతో రోడ్ల నిర్మాణాలను చేపడుతున్నామన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు సాబీర్‌ఆలీ, కోఆప్షన్ సభ్యుడు ముజ్జు, స్పెషల్ ఆఫీసర్ జాపర్, ఎంఆర్‌పీఎస్ జిల్లా అధ్యక్షుడు సమ్మయ్య మాదిగ, నాయకులు రాజన్న, లచ్చయ్య, దుర్గక్క, శంకర్, భీమయ్య, ఒల్లేష్, సురేష్, శకుంతల, రామచంద్రం పాల్గొన్నారు.

నేడు ఆటో డ్రైవర్లకు ఉచిత బీమా పంపిణీ

ఏసీసీ, ఫిబ్రవరి 10: నియోజకవర్గంలోని ఆటో డ్రైవర్లకు ఎమ్మెల్యే కొక్కిరాల ప్రేంసాగర్‌రావు అందిస్తున్న ఉచిత బీమా సౌకర్యాన్ని సద్వినియోగపర్చుకోవాలని ఆటో డ్రైవర్స్ ఓనర్స్ అసోసియేషన్ సభ్యులు పేర్కొన్నారు. శనివారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ 3 వేల మంది ఆటో డ్రైవర్లకు ఆదివారం జిల్లా కేంద్రంలోని జెడ్పీ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో మంత్రి సీతక్క సమక్షంలో ఉచిత బీమా సౌకర్యాన్ని అందిస్తారన్నారు. కార్యక్రమంలో ముకేష్, రమేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

నేడు గురుకుల ప్రవేశ పరీక్ష



పరీక్ష కేంద్రంలో ఏర్పాట్లను పరిశీలిస్తున్న ప్రిన్సిపాల్ సైదులు

బెల్లంపల్లి, ఫిబ్రవరి 10: గురుకులాల్లో 2024-25 విద్యా సంవత్సరానికి 5వ తరగతి అడ్మిషన్‌ల కోసం ఆదివారం గురుకుల ప్రవేశ పరీక్షకు ఏర్పాట్లు పూర్తి చేసినట్లు సవోఈ ప్రిన్సిపాల్ ఐనాల సైదులు తెలిపారు. శనివారం సీవోఈలో హాల్ టికెట్‌ల నెంబర్లను వేయించారు. ఆయన మాట్లాడుతూ బెల్లంపల్లిలో 4 పరీక్ష కేంద్రాలు ఏర్పాటు చేశామని తెలిపారు. పరీక్ష ఉదయం 11 గంటల నుంచి మధ్యాహ్నం 1 గంట వరకు జరుగుతుందని, విద్యార్థులు అరగంట ముందుగానే పరీక్ష కేంద్రాలకు చేరుకోవాలన్నారు. విద్యార్థులకు తగిన సౌకర్యాలు ఏర్పాటు చేసినట్లు తెలిపారు.

క్రీడా సామగ్రి అందించాలి

మంచిర్యాల కలెక్టరేట్, ఫిబ్రవరి 10: ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా శాఖ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న ఆనంద నిలయం ఆశ్రమంలోని అనాథ పిల్లలకు క్రీడా సామగ్రి అందించాలని శనివారం ఇండియన్ రెడ్‌క్రాస్ సొసైటీ జిల్లా వైస్ చైర్మన్ మహేందర్ శ్రీరాంపూర్ ఏరియా జీఎం సంజీవరెడ్డికి వినతి పత్రం అందించారు. క్రీడా సామగ్రి అందిస్తే ఆశ్రమంలోని అనాథ పిల్లలకు క్రీడల సాధనతోపాటు శారీరకంగా ఆరోగ్యంగా ఉంటారని విన్నవించారు. త్వరలోనే క్రీడా సామగ్రిని అందజేస్తానని జీఎం హామీ ఇచ్చారు.

క్రీడాకారుడిని అభినందించిన డీసీపీ



సమ్మయ్యను అభినందిస్తున్న డీసీపీ సుధీర్‌రాంనాథ్‌కేకన్

ఏసీసీ/బెల్లంపల్లి, ఫిబ్రవరి 10 : హైద్రాబాద్ గచ్చిబౌలిలో ఈనెల 9న జరిగిన 5వ జాతీయస్థాయి మాస్టర్స్ అథ్లెటిక్స్ చాంపియన్ షిప్ పోటీల్లో బెల్లంపల్లికి చెందిన ఏఆర్ హెడ్‌కానిస్టేబుల్ పూదరి సమ్మయ్య డిస్కస్ త్రో విభాగంలో మూడో స్థానంలో నిలిచాడు. శనివారం డీసీపీ సుధీర్‌రాంనాథ్ కేకన్ ఆయన కార్యాలయంలో సమ్మయ్యను అభినందించారు. డీసీపీ మాట్లాడుతూ సమ్మయ్య జాతీయ స్థాయి పోటీల్లో పాల్గొని బహుమతి సాధించడం ఆనందంగా ఉందన్నారు. సమ్మయ్యను రిజర్వు ఇన్‌స్పెక్టర్ విష్ణుప్రసాద్, ఏసీపీ పంతాటి సదయ్య, ఏఆర్ ఏసీపీ మల్లికార్జున్, వన్‌టౌన్ సీఐ దేవయ్య, ఎస్ఐలు ప్రవీణ్‌కుమార్, రమేష్‌లు అభినందించారు.

పదిలో అత్యుత్తమ ఫలితాలు సాధించాలి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్ బదావత్ సంతోష్

మంచిర్యాల కలెక్టరేట్, ఫిబ్రవరి 10: పదో తరగతి వార్షిక పరీక్షల్లో అత్యుత్తమ ఉత్తీర్ణత సాధించి జిల్లాను రాష్ట్రస్థాయిలో ముందంజలో ఉంచే విధంగా కృషి చేయాలని కలెక్టర్ బదావత్ సంతోష్ పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్‌లో అదనపు కలెక్టర్ మోతిలాల్, డీఈవో యాదయ్యతో కలిసి పదో తరగతి పరీక్షలు-సన్నద్ధత కార్యక్రమానికి హాజరయ్యారు. కలెక్టర్ మాట్లాడుతూ విద్యార్థుల భవిష్యత్‌పై ప్రతీ పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు బాధ్యతగా వ్యవహరిస్తూ రానున్న 45 రోజులు ప్రణాళికబద్ధంగా విద్యార్థులను సన్నద్ధం చేయాలన్నారు. ప్రతీ విద్యార్థి ఉత్తీర్ణత సాధించేలా ప్రణాళికలు రూపొందించుకుని ముందుకు సాగాలన్నారు. వంద శాతం ఉత్తీర్ణత, అత్యుత్తమ గ్రేడ్ పాయింట్ల సాధనే ధ్యేయంగా చర్యలు తీసుకోవాలని తెలిపారు. గత పరీక్షల ప్రశ్నపత్రాల ద్వారా విద్యార్థులకు విషయ పరిజ్ఞానం పెంచాలని, ఎలాంటి అపోహలు, భయం లేకుండా పరీక్షలు రాసే విధంగా అవగాహన కల్పించాలన్నారు. పాఠశాలల్లో మధ్యాహ్న భోజనం మెనూ కచ్చితంగా పాటించాలని ప్రధానోపాధ్యాయులకు సూచించారు. బియ్యం నిల్వలు రోజు రిజిష్టర్‌లో నమోదు చేయాలని, చెడిపోయి, పురుగులు పట్టిన బియ్యం వస్తే తహసీల్దార్, డీఈవోలకు లిఖిత పూర్వకంగా ఫిర్యాదు చేయాలన్నారు. తెలంగాణ రాష్ట్ర ఫుడ్ కమిషన్ సభ్యులు వారం రోజుల్లో పాఠశాలలను సందర్శిస్తారని, ప్రతీ ఒక్కరు బాధ్యతగా తీసుకుని అవసరమైన చర్యలు చేపట్టాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యం వహించినా, సూచనలు పాటించకపోయినా అధికారులు తీసుకునే చర్యలకు ప్రధానోపాధ్యాయులే బాధ్యత వహించాల్సి ఉంటుందన్నారు. ప్రభుత్వ పరీక్షల విభాగం సహాయ కమిషనర్ దామోదర్‌రావు, డీసీఈబీ కార్యదర్శి భీంరావు, సహాయ కార్యదర్శి కుమారస్వామి, విద్యాశాఖ సమన్వయ కర్తలు చౌదరి, సత్యనారాయణమూర్తి, ఎంఈవోలు, ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

సాగులో శాస్త్ర పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవాలి



రైతులకు విత్తనాలను పంపిణీ చేస్తున్న అధికారులు

కోటపల్లి, ఫిబ్రవరి 10: వ్యవసాయంలో శాస్త్ర పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవాలని భారతీయ మెట్ట పరిశోధన సంస్థ డైరెక్టర్ డాక్టర్ వీకే సింగ్ అన్నారు. శనివారం ఆల్గామలో ఎస్సీ సబ్ ప్లాన్ కేంద్ర ప్రభుత్వం నిర్వహించిన కిసాన్ మేళాలో ప్రసంగించారు. ఎస్సీ సబ్ ప్లాన్‌లో రైతులకు విత్తనాలు, టార్పాలిన్‌లు, స్ప్రేయర్‌లు, శిక్షణ అందిస్తున్నామని, రైతుల అభివృద్ధికి కృషి చేస్తున్నామన్నారు. సాగులో శాస్త్ర పరిజ్ఞానాన్ని ఉపయోగించుకోవడం వల్ల పంటల్లో రసాయనాలు, కలుపు, పురుగు మందుల పిచికారీ డ్రోన్‌ల ద్వారా వివరించారు. ఎకరం భూమిలో ఐదు నిమిషాల్లో స్ప్రే చేసుకోవచ్చని, రైతు గ్రూపులకు సబ్సిడీపై డ్రోన్‌లు అందుబాటులో ఉన్నాయన్నారు. ఆసక్తి గల రైతులు సాంకేతిక పరికరాలు, మిషనరీల కోసం సంప్రదించవచ్చన్నారు. రైతులకు సబ్సిడీపై అందించే విత్తనాలను పంపిణీ చేశారు. సంస్థ ప్రిన్సిపాల్ సైంటిస్టులు డాక్టర్ ఎస్ఎస్ బల్లోలి, డాక్టర్ కేఎస్ రెడ్డి, డాక్టర్ శ్రీదేవి శంకర్, వెంకటేష్, విషాకుమారి, నోడల్ అధికారి ప్రసాద్, సైంటిస్టులు డాక్టర్ అన్షిద, డాక్టర్ ఆసిఫ్, ఏవో మహేందర్, ఎస్సీ రైతులు పాల్గొన్నారు.

ఉపాధిహామీ కూలీలకు వంద శాతం పని కల్పించాలి



సమావేశంలో మాట్లాడుతున్న కలెక్టర్

మంచిర్యాల కలెక్టరేట్, ఫిబ్రవరి 10: జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో ఉపాధి హామీ కూలీలకు వంద శాతం పనులు కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ బదావత్ సంతోష్ పేర్కొన్నారు. శనివారం కలెక్టరేట్‌లో డీఆర్‌డీవో శేషాద్రితో కలిసి ఏపీవోలు, ఈసీలు, ఏపీఎంలు, సెర్ప్ అధికారులతో సమావేశం నిర్వహించారు. కలెక్టర్ మాట్లాడుతూ ఉపాధిహామీ పథకం కింద జిల్లాలో చేపట్టిన పనులను త్వరగా పూర్తి చేయడంతోపాటు కూలీలకు వంద శాతం పని కల్పించే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. పనుల్లో కూలీల సంఖ్యలను పెంచాలని, ధరలు, పని దినాలు పెంచేందుకు అవసరమైన చర్యలు తీసుకోవాలన్నారు. ఎక్కువ కుటుంబాలకు వంద రోజుల పని కలిపించే విధంగా అధికారులు దృష్టి సారించాలని తెలిపారు. వేసవికాలం సమీపిస్తున్నందున పని ప్రదేశాల్లో తాగునీరు, నీడ, ఓఆర్ఎస్, వైద్య సౌకర్యాలను ఏర్పాటు చేయాలన్నారు. విధుల్లో నిర్లక్ష్యం చేస్తే చర్యలు తీసుకొంటామన్నారు.

సజావుగా ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు

ఏసీసీ, ఫిబ్రవరి 10: ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు శనివారం జిల్లా వ్యాప్తంగా సజావుగా జరిగాయి. ఉదయం నిర్వహించిన పరీక్షలో జనరల్‌లో 79 మందికి 74 మంది హాజరయ్యారు. ఒకేషనల్ విభాగంలో 150 మందికి 140 మంది హాజరయ్యారు. మధ్యాహ్నం నిర్వహించిన పరీక్షలో జనరల్‌లో 25 మందికి 24, ఒకేషనల్‌లో 80 మందికి 79 మంది హాజరయ్యారు. 36 పరీక్ష కేంద్రాల్లో పరీక్ష ప్రశాంతంగా జరిగినట్లు డీఐఈవో శైలజ తెలిపారు.

సమ్మక్క, సారలమ్మ జాతర ఏర్పాట్ల పరిశీలన



జాతర ఏర్పాట్లను పరిశీలిస్తున్న చైర్మన్, వైస్ చైర్మన్

ఏసీసీ, ఫిబ్రవరి 10: జిల్లా కేంద్రంలోని గోదావరి తీరంలో నిర్వహించనున్న సమ్మక్క సారలమ్మ జాతర ఏర్పాట్లను శనివారం మున్సిపల్ చైర్మన్ రావుల ఉప్పలయ్య, వైస్‌చైర్మన్ సల్ల మహేష్, కమిషనర్ మారుతిప్రసాద్ పరిశీలించారు. ప్రత్యేక నిధులతో గద్దెల వద్ద ప్లాట్‌ఫాంల నిర్మాణాలను, మంచినీటి సరఫరా పనులను సమీక్షించారు. కౌన్సిలర్‌లు అనిత రవీందర్‌రావు, శ్వేతరమేష్, ఎంఈ మధుకర్ పాల్గొన్నారు.

15న సమ్మక్క సారక్క వేలం పాటలు

మందమర్రి టౌన్: పట్టణంలోని పాలవాగు ఒడ్డున ఈనెల 21 నుంచి 24 వరకు సింగరేణి యాజమాన్యం నిర్వహించే సమ్మక్క సారక్క జాతరకు సంబంధించి దుకాణాల వేలంపాటలు ఈ నెల 15న నిర్వహిస్తున్నామని జాతర కమిటీ వారు తెలిపారు. కొబ్బరికాయలు, వాహన పార్కింగ్, బెల్లం తూకాలు, ఇతర దుకాణాలు జాతరలో ఏర్పాటు చేసుకునే వారు 10 గంటలకు వెంకటేశ్వర ఆలయంలో హాజరు కావాలని తెలిపారు. వేలంలో పాల్గొని దుకాణాలను కైవసం చేసుకోవచ్చని, చిన్న దుకాణాలు పెట్టుకోదల్చిన వారు రూ.1000 చెల్లించి టోకెన్ తీసుకున్న వారికి అనుమతి ఇస్తామని తెలిపారు.

మున్సిపల్ చైర్మన్, వైస్‌చైర్మన్‌లకు సన్మానం



నస్పూర్‌లో సన్మానం చేస్తున్న నాయకులు, సిబ్బంది

నస్పూర్, ఫిబ్రవరి 10 : నస్పూర్ మున్సిపాలిటీ చైర్మన్, వైస్ చైర్‌పర్సన్‌గా ఎన్నికైన సుర్మిళ్ళ వేణు, గెల్లు రజితలను శనివారం మున్సిపల్ కార్యాలయ అవరణలో మున్సిపల్ కార్మిక సంఘం, మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో సన్మానించారు. మున్సిపల్ కార్మిక సంఘం ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో సంఘం గౌరవ అధ్యక్షుడు, కౌన్సిలర్ మేకల దాసు, నాయకులు కిరణ్, భాస్కర్, రవి, అంజన్న, లక్ష్మి, రూప రమా పాల్గొన్నారు. అనంతరం మాల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో చైర్మన్, వైస్ చైర్‌పర్సన్‌లను సన్మానించారు. మాల సంఘం అధ్యక్షుడు గోసిక మనోజ్ కుమార్, ఉపాధ్యక్షుడు జువ్వాజి నందయ్య, నాయకులు లింగయ్య, రామచందర్, పవన్, సమ్మయ్య పాల్గొన్నారు.

ఏసీసీ: మంచిర్యాల మున్సిపల్ చైర్మన్ రావుల ఉప్పల య్యను శనివారం స్వచ్ఛంద పౌర సేవా సంస్థ సభ్యుడు తుల మధుసూదన్ రావు ఆధ్వర్యంలో సన్మానించారు. మధుసూదన్‌రావు మాట్లాడుతూ పట్టణం లో అభివృద్ధి గాడి తప్పిందని, పెద్ద ఎత్తున అవినీతి జరిగిందని, దీనిపై విచారణ జరిపించాలని కోరారు. చెరువుల పరిస్థితి అధ్వాన్నంగా తయారైం దని, డంపింగ్‌యార్డు ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని కోరారు. కనుకుంట్ల మల్లయ్య, రాదేశ్యాం, ప్రదీప్, నాగేందర్, శ్రీనివాస్, వీరస్వామి, దాస్యనాయక్ తదితరులు పాల్గొన్నారు.

గ్రూప్ 4 ఫలితాలలో మండల వాసులకు ర్యాంకులు



వనజ, బొలిశెట్టి సచిన్ రాహుల్, పెండ్యాల సాయికిరణ్

దండేపల్లి,ఫిబ్రవరి10: రాష్ట్ర ప్రభుత్వం ప్రకటించిన గ్రూప్ 4 ఫలితాల్లో మండలానికి చెందిన పలువురు ర్యాంకులు సాధించారు. లింగాపూర్ గ్రామానికి చెందిన భానవత్ వనజ రాష్ట్రస్థాయిలో 196 ర్యాంకు సాధించారు. మండల కేంద్రానికి చెందిన బోలిశెట్టి సచిన్ రాహుల్ రాష్ట్ర స్థాయిలో 540 ర్యాంకు సాధించగా జిల్లా స్థాయిలో 22వ ర్యాంకు సాధించాడు.. పెండ్యాల సాయికిరణ్ రాష్ట్రస్థాయిలో 305 ర్యాంకు, జిల్లా స్థాయిలో 14వ ర్యాంకు సాధించాడు. ర్యాంకు సాధించడంపై వీరిని పలువురు అభినందించారు.

సీఎం చిత్రపటానికి క్షీరాభిషేకం

కాసిపేట, ఫిబ్రవరి 10 : సేవాలాల్ జయంతి ఫిబ్రవరి 15న తెలంగాణ ప్రభుత్వం అధికారిక సెలవు దినంగా ప్రకటించడంపై సీఎం రేవంత్‌రెడ్డి చిత్రపటానికి శనివారం కొండాపూర్ యాప వద్ద బంజారా నాయకులు క్షీరాభిషేకం చేశారు. సేవాలాల్ సేన రాష్ట్ర ఉపాధ్యక్షుడు జాదవ్ గజానంద్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం సేవాలాల్ జయంతిని సెలవు దినంగా ప్రకటించి బంజారాల ఆత్మగౌరవాన్ని పెంచిందన్నారు. కొక్కిరాల సత్యపాల్‌రావు, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు వేముల కృష్ణ, బంజారా నాయకులు తిరుపతి, రవి, దేవ్‌సింగ్, రమేష్ తదితరులు పాల్గొన్నారు.